ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

● జిల్లా ఎన్నికల అధికారి అభిషేక్ కిశోర్

రాయచోటి (కలెక్టరేట్), ఏప్రిల్ 29 : జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు, రాజంపేట పార్లమెంట్ స్థానానికి సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ సోమవారం ముగిసిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషేక్ కిశోర్ తెలిపారు. ఎంపీకి సంబంధించి 20 మంది నామినేషన్లు వేయగా అందులో ఇద్దరు ఉపసంహరించుకోగా 18 మంది బరిలో ఉన్నట్లు తెలిపారు. అనంతరం రిటర్నింగ్ అధికారి చాంబర్‌లో అభ్యర్థులకు గుర్తులు కేటాయించే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్‌వో సత్యనారాయణరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

రాజంపేట నియోజకవర్గం

ఎస్.బాలసుబ్రమణ్యం	టీడీపీ
ఎ.అమర్‌నాథరెడ్డి	వైసీపీ
బుక్కే విశ్వనాథనాయక్	సీపీఐ
కె.సుబ్బమ్మ	ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్
డి.సురేంద్రరెడ్డి	జైభీంరావు పార్టీ
డి.హరిప్రసాద్‌రాజు	జైభారత్ నేషనల్ పార్టీ
జి.వెంకటసుబ్బారెడ్డి	(ఇండి)
ఆర్.రాఘవేంద్రవర్మ	(ఇండి)
ఆర్.చిన్న పెంచలయ్య	(ఇండి)
ఎస్.మహ్మద్ ఆదిల్	(ఇండి)
ఎస్.సల్మాన్	(ఇండి)
కె.హరిరాయల్	(ఇండి)

రాయచోటి నియోజకవర్గం

ఎం.రాంప్రసాద్‌రెడ్డి	టీడీపీ
జి.శ్రీకాంత్‌రెడ్డి	వైసీపీ
ఎస్.అల్లాబక్ష్	కాంగ్రెస్
బి.ఆంజనేయులు	బహుజన సమాజ్ పార్టీ
ఎ.హరిక్రిష్ణ	లిబరేషన్ కాంగ్రెస్
జి.మధుసూదన్	జై భారత్ నేషనల్ పార్టీ
ఎం.చిదంబర్‌రెడ్డి	ఇండియన్ ప్రజా కాంగ్రెస్
ఆర్.మనోహర్	అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్
ఎస్.షాపబుల్‌బాషా	ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్
ఎస్.జిలాన్‌బాషా	జాతీయ జనసేన పార్టీ
ఎస్.దర్బార్ అలీ	నవరంగ్ కాంగ్రెస్
పి.వెంకటరమణ	(ఇండి)
వి.నరేశ్‌రెడ్డి	(ఇండి)
శ్రీకాంత్‌రెడ్డి	(ఇండి)
ఎస్.మహ్మద్ గౌస్	(ఇండి)

రైల్వేకోడూరు నియోజకవర్గం

అరవ శ్రీధర్	జనసేన
కొరముట్ల శ్రీనివాసులు	వైసీపీ
గోసాల దేవి	కాంగ్రెస్
టి.సుబ్రమణ్యం	బహుజన సమాజ్ పార్టీ
డి.గౌతంకుమార్	జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక
పి.మహేశ్‌రెడ్డి	భారత చైతన్య యువజన పార్టీ
ఎం.శ్రీనివాసులు	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా
ఎ.శివయ్య	(ఇండి)
టి.శివయ్య	(ఇండి)
డి.సిద్దయ్య	(ఇండి)
ఎం.మణి	(ఇండి)
ఎం.అంజిబాబు	(ఇండి)
పి.లక్ష్మినరసయ్య	(ఇండి)
కె.లక్ష్మినరేశ్	(ఇండి)
సి.సుబ్బనరసయ్య	(ఇండి)

మదనపల్లె నియోజకవర్గం

ఎం.షాజహాన్‌బాషా	టీడీపీ
ఎస్.నిసార్ అహ్మద్	వైసీపీ
ఎం.పవన్‌కుమార్‌రెడ్డి	కాంగ్రెస్
ఆర్.నరసింహులు	బీఎస్పీ
ఎ.కిష్టప్ప	పిరమిడ్ పార్టీ
ఎం.భాస్కర్	జైభారత్ నేషనల్ పార్టీ
ఎస్.మణిశంకర్	జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ
వి.ఉమాదేవి	(ఇండి)
ఎం.గుల్నాజ్‌బేగం	(ఇండి)
ఎస్.జయసింహ	(ఇండి)
ఎస్.నిసార్ అహ్మద్	(ఇండి)
బుక్యా నరసింహనాయ్	(ఇండి)
ఆర్.జనార్ధన	(ఇండి)
ఎస్.షాజహాన్	(ఇండి)
షేక్ ఆజీద్‌బాషా	(ఇండి)

తంబళ్లపల్లె నియోజకవర్గం

డి.జయచంద్రారెడ్డి	టీడీపీ
పి.ద్వారకనాథరెడ్డి	వైసీపీ
ఎం.ఎన్.చంద్రశేఖరరెడ్డి	కాంగ్రెస్
కె.సుజాత	బహుజన సమాజ్ పార్టీ
అంజలి పీట్ల రాజనాల	జైభారత్ నేషనల్ పార్టీ
డి.జయచంద్రారెడ్డి	జాతీయ జనసేన
జి.క్రిష్ణప్ప	(ఇండి)
వై.ద్వారకనాథరెడ్డి	(ఇండి)
ఎస్.నరసింహులు	(ఇండి)
పి.వి.వెంకటరెడ్డి	(ఇండి)
ఎం.సురేశ్	(ఇండి)

పీలేరు నియోజకవర్గం

ఎన్.కిశోర్‌కుమార్‌రెడ్డి	టీడీపీ
సి.రామచంద్రారెడ్డి	వైసీపీ
బి.సోమశేఖర్‌రెడ్డి	కాంగ్రెస్
ఎం.సి.వెంకటరమణ	బహుజన సమాజ్ పార్టీ
జి.అంకాలేశ్వరి	అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్
ఎం.విజయకుమార్	జై మహాభారత్ పార్టీ
ఎ.వెంకటాద్రి	(ఇండి)
కె.చిన్నరెడ్డెప్పరెడ్డి	(ఇండి)
కె.బ్రహ్మయ్య ఆచారి	(ఇండి)
వి.మంజునాథ్	(ఇండి)
వై.మహేశ్‌రెడ్డి	(ఇండి)
పి.రామకృష్ణారెడ్డి	(ఇండి)

జగనన్నా.. గెలిచేదెట్లా?

● వైసీపీ అభ్యర్థుల్లో ఆందోళన
● స్పష్టంగా కనిపిస్తున్న ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత
● ఎన్డీయే కూటమికి బ్రహ్మరథం
● వైసీపీ మేనిఫెస్టోపై జనం పెదవివిరుపు
● నేడు కలికిరికి సీఎం జగన్ రాక



(రాయచోటి-ఆంధ్రజ్యోతి): అధికారంలో ఉన్న ఐదేళ్ల అధికార వైసీపీ నాయకులు చేసిన భూఆక్రమణలు, ఇసుక దందా.. నాశిరకం మద్యం అమ్మకాలు, ప్రతిపక్షాలపై అక్రమ కేసులు, దాడులు, ఇష్టారీతిన పన్నుల వసూళ్లు, విపరీతంగా పెరిగిన నిత్యావసర సరుకులు ధరలు, ఉద్యోగులపై వేధింపులు ఇలా అనేక కారణాలతో.. జగన్‌రెడ్డి ప్రభుత్వంపై.. ప్రజల్లో పెద్ద స్థాయిలో వ్యతిరేకత ఉంది. ఇప్పటికే ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న అధికార పార్టీ నాయకులకు ఈ విషయం స్పష్టమవుతోంది. పలుచోట్ల జనం అధికార పార్టీ అభ్యర్థులను తమ సమస్యలపై నిలదీస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో సైతం అధికారపార్టీ అభ్యర్థుల వెంట ప్రజలు పెద్దగా రావడం లేదు. దీంతో విధి లేని స్థితిలో అధికార పార్టీ ప్రచారానికి కూలీలను తరలించాల్సి వస్తోంది. గత నెలలో ముఖ్యమంత్రి జిల్లాలో జరిపిన బస్సుయాత్ర జనం లేక తుస్సుమంది. అదే సమయంలో కూటమి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలకు జనం బ్రహ్మరథం పడుతున్నారు. ప్రచారానికి వెళ్లిన కూటమి నాయకులకు సాదర స్వాగతం పలుకుతున్నారు. తెలుగుదేశం పార్టీ సూపర్‌సిక్స్ పథకాలతో జనంలోకి వెళ్తోంది. దీనికి జనం నుంచి అనూహ్య స్పందన వస్తోంది. ఈ నేపథ్యంలో రెండు రోజుల కిందట జగన్‌మోహన్‌రెడ్డి తమ మ్యానిఫెస్టోను ప్రకటించారు. దీనిపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. సాక్షాత్తు సొంత పార్టీ వాళ్లే.. మ్యానిఫెస్టోపైన పెదవి విరుస్తున్నారు. కాగా మంగళవారం సీఎం జగన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కలికిరిలో జరిగే బహిరంగసభలో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో పలువురు అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు.. గెలిచేదెట్లా? జగనన్నా? అని ప్రశ్నిస్తున్నారు.

స్పష్టంగా ప్రజా వ్యతిరేకత

రాష్ట్ర ప్రభుత్వంపైన జిల్లాలో ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోంది. దాదాపు ప్రతి నియోజకవర్గంలోనూ.. ఇసుక అక్రమ రవాణాతో అధికార పార్టీ నాయకులు కోట్ల రూపాయలు తమ జేబుల్లో వేసుకున్నారు. తాము చెప్పిన ధరకే ఇసుకను ఎవరైనా కొనాల్సిందే. దీంతో సామాన్యులు ఇళ్లు కట్టుకోవడానికి చాలా ఇబ్బందులు పడ్డారు. వేల రూపాయలు పెట్టి ఇసుకను కొన్నారు. ఇసుక రీచ్‌లు కాకుండా.. కనీసం స్థానికంగా వాగులు, వంకల్లో సైతం ప్రజలు ఇసుకను తీసుకెళ్లలేకపోయారు. దీని ప్రభావం తీవ్రంగా ఉంది. మద్యం షాపుల్లో గతంలో దొరికే బ్రాండ్లు అందుబాటులో లేవు. నాశిరకం మద్యం అమ్ముతున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. డీకేటీ భూములు, ప్రైవేటు భూములు సైతం పలుచోట్ల అధికార పార్టీ నాయకులు ఆక్రమించారు. ఇక ప్రతిపక్షాలపై దాడులు, కేసుల సంగతి సరేసరి. ఇవి చాలదన్నట్లు.. ఐదేళ్ల పాలనలో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. గతంలో ఎన్నడూ లేనట్లు చెత్తపన్ను కూడా జనం నుంచి వసూలు చేశారు. ఉద్యోగులు, పెన్షనర్లు, విద్యార్థులు, గృహిణులు, రైతులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వం పట్ల ఆగ్రహంగా ఉన్నారు.

కూటమికి బ్రహ్మరథం

తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు కూటమిగా ఏర్పడి ఎన్నికల బరిలో నిలిచాయి. రాజంపేట పార్లమెంటును కూటమి తరపున బీజేపీ అభ్యర్థి, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. రైల్వేకోడూరు అసెంబ్లీ స్థానానికి జనసేన తరపున అరవ శ్రీధర్ బరిలో ఉన్నారు. మిగిలిన స్థానాల్లో తెలుగుదేశం పోటీ చేస్తోంది. గత వారంలో చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌లు రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాలలో ప్రజాగళం పేరుతో బహిరంగ సభల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సభలకు విపరీతంగా జనం హాజరయ్యారు. కూటమి నాయకులు ఇంటింటికీ తిరిగి చేస్తున్న ప్రచారానికి సైతం జనం నుంచి మంచి మంచి స్పందన వస్తోంది. అదే సమయంలో అధికార పార్టీ ప్రచారానికి జనం నుంచి స్పందన కనిపించడం లేదు. గత నెలలో మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాలలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రను నిర్వహించారు. ఈ యాత్రలో జనం పెద్దగా కనిపించ లేదు.

మ్యానిఫెస్టోపై పెదవి విరుపు

తాము అధికారంలోకి వస్తే.. ప్రజలకు ఏం చేయాలనుకుంటున్నామో? సూపర్ సిక్స్ పేరుతో తెలుగుదేశం, జనసేనలు మ్యానిఫెస్టోను ప్రకటించాయి. (నేడు కూటమి తన మ్యానిఫెస్టోను ప్రకటించనుంది.) ఇందులో ముఖ్యంగా ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతూ ఉంటే.. అంత మందికీ అమ్మఒడి వర్తింప చేస్తామని చెప్పారు. రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థికసాయం చేస్తామన్నారు. ఏటా జాబ్‌క్యాలెండర్‌తో ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. దీనిపైన ప్రజల్లో విస్తృతంగా చర్చ నడుస్తోంది. ప్రజలు ఆసక్తి కనపరుస్తున్నారు. అయితే రెండు రోజుల కిందట నవరత్నాలు 2.0 పేరుతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తమ మ్యానిఫెస్టోను ప్రకటించారు. దీనిపైన సొంత పార్టీతో పాటు ప్రజలు పెదవి విరుస్తున్నారు. గత ఐదేళ్లలో చేయని పనులు.. మళ్లీ అధికారం ఇస్తే చేస్తారని ఎలా నమ్మాలని జనం ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో అధికార పార్టీ అభ్యర్థులు, ముఖ్య నాయకులకు ఓటమి భయం పట్టుకుంది. ఎంత డబ్బు ఖర్చుపెట్టినా.. జనంలో చెడ్డపేరుంటే.. గెలిచేది ఎట్లా? అని ఆందోళన చెందుతున్నారు.

నేడు కలికిరికి సీఎం జగన్ రాక

మంగళవారం కలికిరిలో జరిగే బహిరంగసభలో సీఎం జగన్ పాల్గొననున్నారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు సీఎం కలికిరి రానున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కలికిరిలోని సైనిక్ స్కూల్‌లో హెలిప్యాడ్‌ను అధికారులు సిద్ధం చేశారు. కలికిరి నాలుగు రోడ్ల కూడలిలో సీఎం ప్రచార సభ ఏర్పాటు చేయడంతో తిరుపతి-మదనపల్లె, పుంగనూరు-కడప రహదారుల్లో వాహనాలకు తీవ్ర ఆటంకం ఏర్పడనుంది. కలికిరి నుంచి మదనపల్లె మధ్యలో 22 కి.మీ దూరంలోని వాల్మీకిపురం వద్దనే వాహనాలను దారి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారు. తిరుపతి-మదనపల్లె మధ్య తిరిగే వాహనాలు వాల్మీకిపురం పట్టణంలో గుర్రంకొండ క్రాస్ వద్ద మళ్లించనున్నారు. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకూ ఈ ట్రాఫిక్ సమస్య కొనసాగనున్నట్లు తెలుస్తోంది.

రాజంపేట, మదనపల్లెలకు ఎన్నికల సమన్వయకర్తల నియామకం


జగన్‌మోహన్‌రాజు


ప్రవీణ్‌కుమార్ రెడ్డి


పోలి సుబ్బారెడ్డి


చమర్తి సురేశ్ రాజు

రాజంపేట, ఏప్రిల్ 29: రాజంపేట, మదనపల్లె నియోజకవర్గాలకు టీడీపీ ఎన్నికల సమన్వయకర్తలను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాజంపేట నియోజకవర్గానికి సంబంధించి రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్‌చార్జి జి.వి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రాజంపేట నియోజకవర్గ నేత పోలి సుబ్బారెడ్డిలను నియమించారు. అదేవిధంగా రాజంపేట మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ చమర్తి సురేష్‌రాజును మదనపల్లె నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తగా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ పది రోజుల్లో సమిష్టిగా కృషి టీడీపీ అభ్యర్థులతో పాటు బీజేపీ, జనసేన అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలిపారు.

నెల్లూరు పట్టణ ఎన్నికల పరిశీలకుడిగా వేమన సతీష్



నెల్లూరు సిటీ తెలుగుదేశం పార్టీ ఎన్నికల పరిశీలకులడిగా రాజంపేటకు చెందిన తానా మాజీ అధ్యక్షుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేమన సతీష్‌ను నియమించారు. ఈ మేరకు నెల్లూరు సిటీ అభ్యర్థి, మాజీ మంత్రి పొంగూరు నారాయణను నెల్లూరులో కలిసి అక్కడ ఎన్నికల విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా నెల్లూరు పట్టణంలో తెలుగుదేశం అభ్యర్థి నారాయణ భారీ మెజారిటీతో గెలుపొందుతారని తెలిపారు. ఈ సందర్భంగా వేమన సతీష్‌ను పలువురు అభినందించారు.

2న చంద్రబాబు రాయచోటికి రాక

● 5న రాజంపేటకు నారా లోకేశ్..

రాయచోటి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 2వ తేదీ రాయచోటికి వస్తున్నారు. సాయంత్రం 4 గంటలకు జరిగే బహిరంగ సభలో పాల్గొననున్నారు. రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించనున్నారు. ఈ మేరకు భారీ జనసమీకరణకు పార్టీ నాయకులు కృషి చేస్తున్నారు. ఇప్పటికే గత వారంలో చంద్రబాబు పవన్‌కళ్యాణ్‌తో కలిసి రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాలలో బహిరంగ సభల్లో పాల్గొన్న విషయం తెలిసిందే. కాగా మే 5వ తేదీ యువగళం కార్యక్రమంలో భాగంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ రాజంపేట నియోజకవర్గానికి వస్తున్నారు. సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం గెలుపు కోసం ప్రచారం నిర్వహించనున్నారు.



టీడీపీ నాయకుడి కిడ్నాప్ యత్నం

● తుపాకీతో బెదిరింపులు
● ఎన్నికలు ముగిసే వరకు ఊరిలో ఉండొద్దని హుకుం


పెనగలూరు పీఎస్‌లో ఫిర్యాదు చేస్తున్న వెంకటేశ్వరరెడ్డి తదితరులు

పెనగలూరు, ఏప్రిల్ 29: మండలంలోని ఎగువ సిద్దవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టీడీపీ నాయకుడు ఎస్.వెంకటేశ్వరరెడ్డిని ఆదివారం రాత్రి 11.30 గంటల ప్రాంతంలో ఆరుగురు దుండగులు తుపాకులతో వచ్చి కిడ్నాప్ చేసేందుకు యత్నించారని బాధితుడు ఆదివారం పెనగలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దుండగులు చేసి తీవ్రమైన హెచ్చరికలతో తనకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని ఆయన పోలీసులను కోరారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాకం రాత్రి తాను ఇంట్లో నిద్రిస్తుండగా ఆరుగురు నేరుగా వచ్చి తలుపు తట్టడంతో ఊర్లో వారెవరో పనిమీద తలుపు తడుతున్నారని తీశానని, సఫారి దుస్తులతో ఉన్న ఆరుగురు దుండగులు వచ్చిరాగానే ఇంటిలో ఉన్న వస్తువులన్నీ చిందరవందరగా పడవేస్తూ తీవ్రమైన పదజాలంతో తిడుతూ రెడ్లకు పుట్టిన నా.. కొ..... ఎవడైనా టీడీపీ కూటమికి ఓట్లు వేస్తారా.... కూటమికి మద్దతు పలకడానికి నీకెన్ని గుండెలంటూ చేయి చేసుకున్నారని తెలిపారు. వారి వద్ద ఒకరి చేతిలో పిస్టల్, మరొకరి వద్ద మెషీన్‌గన్ ఉన్నాయన్నారు. తన చొక్కా పట్టుకొని పిస్టల్ గురి పెట్టి తనను వారి వాహనంలో లాక్కెళ్లేందుకు ప్రయత్నించగా తాను ప్రతిఘటించడంతో ఎన్నికలు ముగిసే వరకు మండలంలోనే కాదు ఎక్కడా కనిపించకూడదని, ఒకవేళ కనిపిస్తే చంపేస్తామని తీవ్రమైన హెచ్చరికలు జారీ చేసి వెళ్లారని తెలిపారు. దుండగులంతా చిత్తూరు యాసలో మాట్లాడుతున్నారని తెలిపారు. వెంకటేశ్వరరెడ్డి వెంట ముక్కా రూపానందరెడ్డి సోదరుడు ముక్కా మధుసూదన్‌రెడ్డి, కాకర్ల శివయ్యనాయుడు తదితరులు ఉన్నారు.

ఇళ్ల వద్దే పెన్షన్ల పంపిణీ : కలెక్టర్

రాయచోటి (కలెక్టరేట్), ఏప్రిల్ 29: పెన్షన్లు ఇంటి వద్దే పంపిణీ చేసే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది ద్వారా వికలాంగులు, వృద్ధులకు ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ చేస్తామని, మిగిలిన వృద్ధులకు వారి బ్యాంకు అకౌంట్లో జమ చేస్తామన్నారు.

జిల్లాలో ఎన్నికల సన్నద్ధత సంతృప్తికరం

● రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం

రాయచోటి (కలెక్టరేట్), ఏప్రిల్ 29 : జిల్లాలో ఎన్నికల సన్నద్ధత సంతృప్తికరంగా ఉందని, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు ప్రశంసనీయమని రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో రాష్ట్రానికి కేటాయించిన ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం, జిల్లా సాధారణ పరిశీలకులు ఓంప్రకాశ్ బంకర్, ఎన్నికల వ్యయ పరిశీలకులు రవీందర్ కుమార్, ఎన్‌జీ మూన్, వైభవ్ శుక్లాలకు జిల్లాల్లో సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. ఎంసీసీ, వ్యయ పర్యవేక్షణ, సమాచార సాంకేతికత, ఈవీఎంల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్‌ల నిర్వహణ, ఎంసీఎంసీ తదితర అంశాలకు నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. సమావేశం అనంతరం సార్వత్రిక ఎన్నికల కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూంను రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

8న ప్రధాని మోదీ రాక

● పీలేరు నియోజకవర్గంలో బహిరంగ సభ



కలికిరి, ఏప్రిల్ 29: ప్రధాని నరేంద్రమోదీ మే 8వ తేదీ పీలేరు నియోజకవర్గంలో జరిగే ఎన్నికల సభలో పాల్గొంటారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. మొదట మే 3, 4 తేదీల్లో ప్రధాని మోదీ తలపెట్టిన రాష్ట్ర ఎన్నికల పర్యటన వాయిదా పడింది. దీంతో మే 3న పీలేరు నియోజకవర్గంలో బీజేపీ తలపెట్టిన ప్రచార సభ కూడా వాయిదా పడింది. రాష్ట్రంలో రెండు రోజులు ప్రధాని ఎన్నికల సభల్లో ప్రసంగించే విధంగా గతంలో షెడ్యూలు ఖరారైంది. ఈ మొదటి షెడ్యూలు రద్దు కాగా దానికి బదులుగా 7, 8 తేదీల్లో పర్యటించనున్నారు. తాజా షెడ్యూలు ప్రకారం మే 8న పీలేరు నియోజకవర్గంలో జరిగే ఎన్నికల సభలో పాల్గొననున్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సభ జరగనుంది. ప్రధానితో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ రాష్ట్ర నేతలు చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్, పురందేశ్వరిలు ఈ సభలో పాల్గొంటారు. ఈ సభ అనంతరం ప్రధాని విజయవాడ వెళ్లి అక్కడ రోడ్ షోలో పాల్గొంటారు. కాగా పీలేరు నియోజకవర్గానికి చెందిన మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి రాజంపేట పార్లమెంటు అభ్యర్థిగా బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విషయం తెలిసింది. ఆయన సోదరుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి పీలేరు నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. దీంతో కిరణ్‌కుమార్ రెడ్డి స్వంత మండలం కలికిరిలోగానీ లేదా పీలేరులోగానీ ప్రధాని కోసం సభా స్థలాలను పరిశీలిస్తున్నారు.

ఎవరు గెలిచినా మీదే గెలుపు

జిల్లా స్థాయి కూపన్ నెం.1

పాఠకుని పూర్తి పేరు : ....

డోరు నెంబరు : .... వీధి పేరు : ....

గ్రామం/పట్టణం : .... మండలం : ....

జిల్లా : .... పోస్టల్ పిన్‌కోడ్ : .... ఫోన్ నెం. ....

కడప ఉమ్మడి జిల్లాలోని ఒకొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది, మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్క్ చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. కడప				
2. కమలాపురం				
3. పులివెందుల				
4. జమ్మలమడుగు				
5. ప్రొద్దుటూరు				
6. మైదుకూరు				
7. బద్వేలు				
8. రాజంపేట				
9. రైల్వేకోడూరు				
10. రాయచోటి				
మొత్తం :				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

ఆంధ్రజ్యోతి కార్యాలయం : సర్వేనెం. : 137 & 138/3, చిన్నమాచుపల్లె, చెన్నూరు మండలం, కడప

దోపిడీ ప్రభుత్వాన్ని సాగనంపుదాం..

● ముక్కా వరలక్ష్మి, కస్తూరి విశ్వనాథనాయుడు



ప్రచారం చేస్తున్న ముక్కా వరలక్ష్మి, బీజేపీ నాయకుడు చెంగల్‌రాజు



ప్రచారంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి విశ్వనాథనాయుడు, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని, జనసేన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర

చిట్వేలి, ఏప్రిల్ 29 : మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చి ఐదేళ్లుగా రాష్ట్ర సంపదను దోచుకుంటున్న ప్రభుత్వాన్ని సాగనంపాలని ముక్కా వరలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథనాయుడు, జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్ అన్నారు.

సోమవారం నాగవరం పంచాయతీలో వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌సిక్స్ పథకాలు ప్రజలకు వివరిస్తూ గాజు గ్లాసు, కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ముక్కా సాయి వికాస్‌రెడ్డి, ముక్కా శిరీష, జనసేన రాష్ట్ర జనరల్ సెక్రటరీ చిలకం మధుసూదన్‌రెడ్డి, రాయలసీమ కో-కన్వీనర్ రాందాస్ చౌదరి, మండల అధ్యక్షుడు కె.కె.చౌదరి, వెంకటసుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ కట్టా గుండయ్య నాయుడు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చంగల్‌రాజు, సర్పంచ్ గుత్తి నరసింహ, ఎంపీటీసీ సభ్యుడు నాగార్జున, కాకర్ల నాగార్జున, రెడ్డయ్య, మండల బీజేపీ అధ్యక్షుడు బాబూజీ, మాజీ అధ్యక్షుడు ఏదోటి రాజా, పెద్దూరు రాజా, వేణుగోపాల్‌రెడ్డి, బాలకృష్ణ, చెంగల్‌రాయుడు యాదవ్, నాగయ్య యాదవ్, సింగిరి సుబ్రమణ్యం, మన్మథ, కరీం, పెంచలరెడ్డి, అనంతయ్య యాదవ్, సుబ్రమణ్యం యాదవ్, కొండా వెంకటేష్, బీజేపీ, టీడీపీ, జనసేన నేతలు పాల్గొన్నారు.

ముక్కా సమక్షంలో టీడీపీలో చేరిక

ఓబులవారిపల్లె, ఏప్రిల్ 29: మండలంలోని మంగంపేట గ్రామ పంచాయతీ కాపుపల్లి లో టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి సమక్షంలో పాపిరెడ్డిగారి రామచంద్రారెడ్డి తదితరులు సోమవారం టీడీపీలో చేరారు. మంగంపేట టీడీపీ నేతలు కల్లా చలపతి, అనుమలగుండం చంద్రమోహన్, మాజీ వైస్ ఎంపీపీ గునిపాటిరాయుడు, గునిపాటి కిరణ్‌కుమార్ సారథ్యంలో మంగంపేటలో భారీ ఎత్తున ప్రచారం చేశారు.

ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు కల్లా చలపతి, చంద్రమోహన్, రాయుడు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్, ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీఏ నాయకులు పున్నాటి వాసుదేవరెడ్డి, జోగినేని మణి, పులపత్తూరు రామసుబ్బారెడ్డి, అనుమలగుండం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన వారితో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి

'వైసీపీ మేనిఫెస్టో చిత్తు కాగితం'



ప్రచారంలో పాల్గొన్న ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు తదితరులు

రైల్వేకోడూరు(రూరల్) ఏప్రిల్ 29: టీడీపీ సూపర్ సిక్స్ మేనిఫెస్టో అదుర్స్ అని రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నా యుడు తెలిపారు. మండలంలోని కాపుపల్లె, ఉర్లగడ్డపోడు, కాపుపల్లె వడ్డిపల్లిలో ముక్కా శిరీష ఆధ్వ ర్యంలో ఆయన ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ మేనిఫెస్టో చిత్తు కాగితమని ఎద్దేవా చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే ప్రతి హామీ నెరవేరుస్తామన్నారు. ఇది మహిళల మేనిఫెస్టో అని కొనియాడారు. జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్, రాజంపేట బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నాయుడోరి రమణ, సీనియర్ నాయకులు అజయ్‌బాబు, బీజేపీ అధ్యక్షుడు గడ్డం చెంగల్ రాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్మ, జనసేన నాయకులు ముత్యాల కిషోర్, ఎమ్మార్పీఎస్ నేత రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'కోడూరు అభివృద్ధి కోసం గాజు గ్లాసుకు ఓటేయండి..'

రైల్వేకోడూరు(రూరల్) ఏప్రిల్ 29: కోడూరు అభివృద్ధి కోసం గాజు గ్లాసుకు ఓటు వేయాలని ఉమ్మడి కూటమి నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. బాబు సూపర్ సిక్స్ డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని మైనారిటీ నాయకులు పఠాన్ మౌలా ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి ఆదేశాల మేరకు రైల్వేకోడూరు కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీనియర్ నాయకులు డాక్టర్ చలపతి ఇంటికి వెళ్లి పార్టీ గెలుపు కోసం పని చేయాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందే పథకాలను వివరించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురళీధర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నార్లల హేమరాజ్, టీడీపీ పట్టణ కన్వీనర్ పోకల మణి, వార్డు సభ్యులు పోతురాజు నవీన్, జనసేన నాయకులు వరికూటి నాగరాజ్, బీజేపీ నాయకులు వాకచర్ల సుబ్బరావు, సీనియర్ నాయకులు మస్తాన్, మదర్ బాషా, యువ నాయకులు కొప్పరపు అరవింద్ మహిళ నాయకురాలు మంజులమ్మ, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ నాయకుడు డాక్టర్ చలపతితో చర్చిస్తున్న టీడీపీ నాయకులు.

'సూపర్ సిక్స్'పై విస్తృత ప్రచారం



రామక్కపల్లిలో ప్రచారం చేస్తున్న టీడీపీ, జనసేన నాయకులు

పుల్లంపేట, ఏప్రిల్ 29 : పుల్లంపేటలో కూటమి తరపున అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అరవ శ్రీధర్ ప్రచారంలో దూసుకుపోతున్నాడు. సోమవారం టీడీపీ, బీజేపీ జనసేన నాయకులతో కలిసి దొండ్లోపల్లె, కొమ్మనవారిపల్లె, వల్లూరుపల్లె గ్రామాల్లో ఇంటింటిప్రచారం చేసి సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సీనియర్ నాయకులు కేసినేని నారాయణ నెల్లూరు, కృష్ణమూర్తి నాయుడు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసులుతో కలిసి గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మండల ఇన్‌చార్జి ఆరె సుధాకర్‌నాయుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేలపాటి రామచంద్రనాయుడు ఆధ్వర్యంలో అప్పయ్యరాజుపేట, హరిజనవాడ, పెరియవరం, రామక్కపల్లి తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. నాయకులకు గ్రామప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌నాయుడు, చుండు ఈశ్వర్ నాయుడు, జగదీశ్వర్‌రెడ్డి, పద్మాకర్ రెడ్డి, తెలుగు మహిళలు అనితా దీప్తి, దాసరి వాణి శంకర్, మెహతాజ్ బేగం, జాకీరియా, జనసేన నాయకులు వెంకటరమణ, మణి, కొండేటి చెంగయ్య, రామకృష్ణయ్య, మల్లి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశం అభివృద్ధి

● రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి



మహేశ్వర్‌రాజును బీజేపీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి

సుండుపల్లె, ఏప్రిల్ 29: బీజేపీతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, ఏపీలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి పొలిమేర పల్లె గ్రామ పంచాయతీ బూడిదగుంట పల్లె రాచపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశం కోసం ప్రధాని మోడీ, రాష్ట్రం కోసం టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు చేస్తున్న కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఏపీలో అరాచక ప్రభుత్వం రాజ్యమేలుతోందని కూటమి అభ్యర్థుల గెలుపుతో జగన్ అరాచకానికి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. తల్లికి చెల్లికి న్యాయం చేయలేని జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తాడని ఆయన ప్రశ్నించారు. అనంతరం వైసీపీ నుంచి బీజేపీలోకి చేరిన చమర్తి మహేశ్వర్‌రాజుతో పాటు ధనుంజయ, శివకుమార్, అశోక్, నాగరాజు, శ్రీనివాసులు, రామాంజులు, రాజా, రెడ్డెయ్య, సుబ్బరామరాజు, రెడ్డెయ్యరాజు, వెంకట్రామరాజుతో పాటు 50 కుటుంబాలకు బీజేపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ దేశానికి బీజేపీ ఎంత ముఖ్యమో తెలుసుకొని రాష్ట్రంలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారని అలాంటి వారికి ఎప్పుడు సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయిలోకేశ్, మీడియా అధికార ప్రతినిధి శ్రీనివాసరాజు, పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కరువు రైతులను ఆదుకోవాలి

లక్కిరెడ్డిపల్లె ఏప్రేల్ 29 కరువు రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం లక్కిరెడ్డిపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అన్న మయ్య జిల్లాలోని 31 మండలాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. దీని తోడు మామిడి రైతులు దిగుబడులు లేక ఈ ఏడాది అప్పులపాలవు తున్నారని వారందరినీ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 31 మండలాల్లో 18 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించారన్నారు. మిగిలిన 13 మండలాల్లో కూడా వర్షం కువలేదని అధికారులు వాటిని కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు.

ఎన్‌డీఏ నేతలపై దాడి పిరికిపంద చర్య


● జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర



సమావేశంలో మాట్లాడుతున్న జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర

చిట్వేలి, ఏప్రిల్ 29 : ఓటమి తప్పదన్న భయంతో ఎన్డీఏ నాయకుల మీద గూండాలతో దాడి చేయించడం తోపాటు తుపాకులతో బెదిరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర అన్నారు. సోమవారం నాగవరం పంచాయతీలో ఎన్‌డీఏ నేతలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్ర బాబు సమక్షంలో టీడీపీలో చేరిన పెనగలూరు మండలానికి చెందిన చిన్నవెంగల్‌రెడ్డిని ఎంపీ మి థున్‌రెడ్డి, ఎమ్మెల్యే గూండాలు బెదిరించి వైసీపీ కండువాకప్పి తీసుకెళ్లారన్నారు. ఆదివారం ఎన్డీఏ నాయకుడు వెంకటేశ్వర రెడ్డి ఇంటి మీద చిత్తూరు నుంచి వచ్చిన ఎంపీ అనుచరులు దాడిచేసి ఎన్నికలు పూర్తయేం త వరకు ఊరిలో ఉండొద్దని బెదిరించారన్నారు. ఈ విషయాన్ని ఎస్పీకి ఫిర్యాదు చేయడమే కాకుండా జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌కు వివరిస్తామన్నారు. ఈసీ దృష్టికి తీసుకొని వెళతామన్నారు. ఇలాంటి నీచమైన చర్యలతో గెలుస్తామనుకోవడం వారి భ్రమ అని, ఎన్‌డీఏ కూటమి విజయం ఎప్పుడో ఖరారైందన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతమైతే సహించేది లేదన్నారు. పెనగలూరులో ప్రచారం ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్రతో పాటు సీనియర్ టీడీపీ నాయకులు కొమ్మన వెంకటసుబ్బారెడ్డి, సంగరాజు శ్రీధర్‌రాజు, సూర్యాల ధర్మయ్య, తురక చంగల్‌రాయుడు, ఈశ్వరయ్య, దాడిశెట్టి మల్లికార్జున, జనసేన పార్టీ నుంచి రామరాజు, తాతంశెట్టి నరసింహ ప్రసాద్, తిమ్మిశెట్టి మణి, పుల్లగంటి శివ, తురక వెంకటేష్, బీజేపీ నుంచి మండలాధ్యక్షుడు బాపూజీ, కొమ్మన నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోదండరాముడి సన్నిధిలో తెలంగాణా టీడీపీ మాజీ నేత



కోదండరామున్ని దర్శించుకున్న తెలంగాణా మాజీ టీడీపీ నేత

ఒంటిమిట్ట, ఏప్రిల్ 29 : ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని సోమవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర టీడీపీ మాజీ నేత బత్తిన నరసింహులు సందర్శించారు. టీటీడీ అర్చకులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగమండపంలో ఆలయ విశిష్టత, చరిత్ర తెలుసుకున్నారు. పురాతన ఆలయాన్ని దర్శించడం పూర్వజన్మ సుకృతమని ఆయన అన్నారు. ఆంధ్రకు త్వరలో మంచి రోజులు రానున్నాయని చంద్రబాబుముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు.

ఘనంగా షష్టి పూజలు

నందలూరు, ఏప్రిల్ 29 : నందలూరు రైల్వే కేంద్రం లోని రైల్వే ఇన్‌స్టిట్యూట్ పక్కనే వెలసిన వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో సోమవారం షష్టి సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున ఆలయ ప్రధాన అర్చకుడు సరసా రవికుమార్ శర్మ ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

వైసీపీని తరిమికొట్టి.. టీడీపీ జెండా ఎగరేద్దాం

● మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి, గడికోట ద్వారకనాథ రెడ్డి



వైసీపీ నేతలను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, గడికోట ద్వారకనాథరెడ్డి

లక్కిరెడ్డిపల్లె ఏప్రిల్ 29: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని రాయచోటి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మండిపల్లె రాంప్రసాదురెడ్డి, లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ రెడ్డి అన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లెలో వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు గజమాలతో స్వాగతం పలుకగా, మహిళలు కర్పూర హారతులు పట్టారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 15 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న శ్రీకాంత్ రెడ్డి రాయచోటిని ఎక్కడ అభివృద్ధి చేశాడో చెప్పాలన్నారు. మూడు వేల కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో ఎన్ని రోడ్లు వేశారు. ఏ గ్రామాన్ని అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. వైసీపీ నాయకులకు కార్యకర్తలకు మట్టి, ఇసుక, భూకబ్జాలు, అక్రమంగా దోచిపెట్టడం తప్ప పేదోడికి ఏ పథకం అందడం లేదని ఆయన అన్నారు. రాయచోటి నియోజకవర్గంలో అరాచకాలు తప్ప అభివృద్ధి లేదన్నారు. ఎంతోమంది టీడీపీ కార్యకర్తలను అక్రమ కేసులపై జైలుకు పంపించారన్నారు. మేనిఫెస్టోలో అన్నీ అబద్ధాలే ఉన్నాయన్నారు. .రాయచోటి చుట్టుపక్కల వైసీపీ నేతలు భూకబ్జాలు చేసి కోట్ల రూపాయలు సంపాదించుకున్నారన్నారు. ప్రభుత్వ భూములన్నీ ఆక్రమించారన్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే, అక్రమాలన్నింటినీ బయటకు తీస్తాం, నిరుపేదలకు న్యాయం చేస్తామన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకుందాం. వైసీపీని తరిమికొడదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నేతలు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడి చంద్రశేఖర్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటు యూత్‌ప్రెసిడెంట్ తోపిరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ల సంఘం ప్రధాన కార్యర్శి డాక్టర్ షఫీనాయక్, తెలుగుమహిళ అధ్యక్షురాలు లలితమ్మ, చోటా (అహ్మద్‌బాష) ఎనమల విశ్వనాథ, బీజేపీ నాయకులు రామచంద్రారెడ్డి, కాంట్రాక్టర్ వెంకటరామరాజు, ఆంజనేయులు, కృష్ణ, జయచంద్రనాయుడు, ఆరిఫుల్లా, ప్రతాప్‌రెడ్డి, జేకే జయచంద్రారెడ్డి, సుదర్శన్ బాబు, శ్రీరాములు, కావలి ఆంజనేయులు, ముక్తార్, మండ్ల రామాంజనేయులు, బషీర్, షేక్ మస్తాన్ సాజీద్, ఓబులేసు, ఉమేష్‌రెడ్డి, వెంకటేసు, వేమయ్య, చెల్లు శ్రీనివాసయాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

'ఎన్డీఏ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తాం'



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి

రామాపురం, ఏప్రిల్ 29: రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి పిలుపునిచ్చారు. రామాపురంలోని తన స్వగృహంలో సోమవారం టీడీపీ నాయకులు కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి నల్లగుట్టపల్లె, కసిరెడ్డిగారిపల్లె, గువ్వలచెరువు, రాచపల్లి, చిట్లూరు, హసనాపురం గ్రామాల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే యువతకు విద్య, ఉద్యోగాలు, రాష్ట్ర అభివృద్ధి, పింఛన్లు, సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. నియోకవర్గంలో అన్ని మండలాల్లో ప్రజలు టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అరాచకాలు భూ అక్రమాలు, ప్రజలపై అక్రమ కేసులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయన్నారు. దీంతో ప్రజలు వైసీపీ పాలన వద్దంటున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రాయచోటి ఎమ్మెల్యేగా రాంప్రసాద్‌రెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థిగా నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. కార్యక్రమంలో అంజనారెడ్డి, రామచంద్రారెడ్డి, సూరం శివారెడ్డి, శంకరయ్య, దేరంగుల శ్రీనివాసులు, సిలేకాంపల్లె శివారెడ్డి, గోవిందరెడ్డి, ధర్మయ్య, హరిప్రసాద్, దుర్గాప్రసాద్, రెడ్డెయ్య, పాపయ్య, రామాంజనేయులు, దేవయ్య, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం



పేరంపల్లెలో ప్రచారం చేస్తున్న లక్ష్మీప్రసాద్‌రెడ్డి

గాలివీడు, ఏప్రిల్ 29: రాయచోటి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి తెలిపారు. సోమవారం పేరంపల్లె పంచా యతీలో ఆయన ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం గాలివీడు మండ లానికి చేసింది శూన్యమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల వారికి న్యాయం జరిగిందని, అభివృద్ధి కూడా జరిగిందని తెలిపారు. టీడీపీ అధికా రంలోకి వస్తే 6 గ్యారెంటీలను అమలు చేసి బడుగు, బలహీన వర్గాల వారి అభ్యున్న తికి కృషి చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మండలంలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరిసామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకట నారాయణరెడ్డి, పూలికుంట సర్పంచ్ పార్థసారథిరెడ్డి, రాజంపేట టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు రవీంద్రబాబు, మాజీ సర్పంచులు గీదర ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాసరాజు, మాజీ ఎంపీటీసీ రెడ్డిప్రసాద్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు కేడం లక్ష్మయ్య, డాక్టర్ రామచంద్రారెడ్డి, చెన్నయ్య, వెంకటశివారెడ్డి, శ్రీకాంత్, ప్రభాకర్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎండలు మండుతుండంతో బోర్లు, బావులు ఎండిపోయాయి. .ప్రజలు తాగునీటికోసం బిందెలు తీసుకొని ఎక్కడ నీరుంటే అక్కడికి పరుగులు తీస్తున్నారు. కిలోమీటర్ల దూరం వెళ్లి సైకిళ్లు, చిన్నతోపుడు బండ్లపై నీరు తెచ్చుకుంటున్నారు. జనవరి నుంచి నీళ్లో రామచంద్రా అంటున్నా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోవడం లేదు. సర్పంచులను అడిగితే గ్రామ పంచాయతీలో ఒక్క రూపాయి కూడా లేక పోవడంతో, తాము ఏమీ చేయలేమని చేతులెత్తేశారు. ఇక ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను అడిగితే రేపు.. మాపు ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తామంటూ కాలయాపన చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. అయితే మండలానికి దాహం తీర్చేందుకు మంజూరైన నిధులు ఎక్కడ ఖర్చుపెట్టారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



నీళ్లు పట్టుకుంటున్న మహిళలు

నీళ్లో... రామచంద్రా..!

● ఎండిన బోర్లు, బావులు ● గొంతెండుతున్న గ్రామాలు
● నిధులేమయ్యాయో చెప్పని అధికారులు ● సర్పంచుల చేతివాటం
● ట్యాంకర్లతో సరఫరా చేయాలని వినతి

లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 29: జలజీవన్ మిషన్ కింద ఫిబ్రవరి నెలలో మండలానికి రూ.90 లక్షలు నిధులు మంజూరు కాగా, రూ 50 లక్షల వ్యయంతో ప్రతి గ్రామంలోను రెండు, మూడు బోర్లు వేసినట్లు అధి కారులు చెబుతున్నారు. ఇందుకోసం ఒక్కో గ్రామానికి రూ. 1.50 నుంచి 3 లక్షలు వ్యయం చేశామంటున్నారు. అయితే, ఏ గ్రామంలోను కొత్తబోరు వేసి నీరిచ్చిన పాపాన పోలేదని స్థానికులు చెబుతున్నారు. పందిళ్లపల్లె వడ్డెపల్లెలోని బోరులో నీరురాక పోవడంతో ప్రజలు వ్యవసాయ బోర్లను ఆశ్రయిస్తున్నారు. అయితే, రైతులు వారిని రానివ్వక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్యాంకర్లతో నీరు సరఫరా చేయమంటే అసలు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతు న్నారు. రూ. 50 లక్షలు జేజేఎం నిధులు ఖర్చు చూపిస్తున్నారు. ఆయా గ్రామ సర్పంచులు, బడానాయకులు నిధులు మింగేసి, బోర్లు వేసినా నీరు పడలేదని చెబుతున్నారని ప్రజలు అను కుంటున్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరపరా బాధ్యత లను ఆర్‌డబ్ల్యూ ఎస్ అధికారులు గ్రామ సర్పం చులకు అప్పగించారు. ఇదే అద నుగా వారు ఒక రోజు నీరు సరఫరా చేసి వారం రోజులకు లెక్కలు రాసుకుంటున్నట్లు ప్రజలుఆరోపిస్తున్నారు. ఇప్ప టికైనా అధికారులు స్పందించి ట్యాంకర్లతో నీటిని సరపరా చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరు తున్నారు.

ట్యాంకర్లతో నీరందిస్తాం

నీరు లేని గ్రామాలకు ట్యాంర్ల ద్వారా నీటి సరఫరాకు ఉన్నతాదికారులకు నివే దికలు పంపించామని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కిశోర్ తెలిపారు. మండలంలో నీరులేని గ్రామాల్లో 29 బోర్లు వేశాం. రెండింటిలో నీరు పడింది. మిగతా గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీరును అందిస్తామని తెలిపారు.

అక్రమాలే వైసీపీ ఎజెండా

- టీడీపీతోనే రైతుల అభ్యున్నతి
- హంద్రీనీవా నుంచి నీరు తెప్పిస్తా
- రాజంపేట టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం



సమావేశంలో ప్రసంగిస్తున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం

సుండుపల్లె, ఏప్రిల్ 29: దోచుకోవడం, దాచుకోవడం అక్రమాలు అరాచకాలే వైసీపీ ఎజెండా అని రాజంపేట టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం తెలిపారు. సోమవారం సుండుపల్లి మండల కేంద్రంలో టీడీపీ బీజేపీ, జనసేన నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. రామిరెడ్డి మిషన్ నుంచి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు సాగింది. బస్టాండు కూడలి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. అన్నమయ్య పింఛా ప్రాజెక్టులు తెగిపోవడానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులే కారణమని తీవ్రంగా విమర్శించారు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీతోనే రైతుల అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలను మోసగించారని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వస్తేనే అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. గాలేరు-నగిరి హంద్రీనీవా నీటిని తీసుకొస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా నన్నారు. ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన జగన్‌మోహన్‌రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సుండుపల్లి మండలంలో భూదందాలు, అక్రమాలు అరాచకాలు తారస్థాయిలో జరిగాయని, వాటన్నింటికీ వైసీపీ నాయకులు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. మైనారిటీల భూములు లాక్కొని వారిపై దాడి చేసిన వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఓటు వేయించుకొని గెలిచి నియోజకవర్గ మండల ప్రజలను మోసం చేశారని తెలిజేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు చొరవతో 12 ఏళ్ల తరువాత టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం వచ్చిందని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తన తండ్రి పాలకొండ్రాయుడుపై సుండుపల్లి మండలం ఎంతో ఆదరాభిమానాలు చూపించిందని.. అదే అభిమానాన్ని తనపై చూపించాలని కోరారు. తమ కుటుంబం ఇచ్చిన మాట ఏనాడూ తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి మహేష్‌నాయుడు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, రాష్ట్ర లీగల్ సెల్ సెక్రటరీ ఈశ్వరయ్య, మండల అధ్యక్షుడు రెడ్డప్ప, క్లస్టర్ ఇన్‌చార్జి శివకుమార్‌నాయుడు, పార్లమెంటు ఉపాధ్యక్షుడు భగవాన్ సహాయ రెడ్డి, శివప్రసాద్ నాయుడు, మాలేపాటి సురేష్‌నాయుడు, దామోదర్‌నాయుడు, శివరామనాయుడు, మండల మాజీ అధ్యక్షుడు శివారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నాంద్ నాయక్, ఎర్రంరెడ్డి, మడితాడు బాష, ప్రసాద్‌రాజు, ఆదినారాయణరెడ్డి బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రామా జగదీష్, జనసేన నాయకురాలు రాణిరెడ్డి, రామ శ్రీనివాసులు, రాజా, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

దళితుల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

దళితుల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, దళిత డాక్టర్ సుధాకర్‌ను చంపిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని రాజంపేట టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం తెలిపారు. సోమవారం సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలోని పెద్దమాదిగ పల్లెలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ ప్రభుత్వంలో దళితులకు ఎటువంటి మేలు జరగలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ నిధులను మాయం చేసి దళితుల కడుపు కొట్టాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దళితులను కొట్టి చంపి డోర్ డెలివరీ చేసిన వ్యక్తిని అందలం ఎక్కించాలని చూస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. దళితుల మంచి కోరే చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను.. సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ ఉద్యమానికి మద్దతు తెలిపిన ఏకైక వ్యక్తి చంద్రబాబునాయుడు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి, మృదుస్వభావి, మాజీ ఎమ్మెల్యే పాలకొండ్రాయుడు కుమారుడు బాలసుబ్రమణ్యంకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రాష్ట్ర లీగల్ సెల్ సెక్రటరీ ఈశ్వరయ్య, అధ్యక్షుడు రెడ్డప్ప, క్లస్టర్ ఇన్‌చార్జి శివకుమార్ నాయుడు, శివరామిరెడ్డి, వెంక టేశ్వర్లు నాయుడు, జనార్ధన్‌నాయుడు, రమణ, ఎంఆర్‌పీఎస్ నాయకులు రామాంజులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేను స్థానికేతరుడినా...?

- నాపై విమర్శలు చేసే వారు స్థానికులా...?

రాజంపేట, ఏప్రిల్ 29: నేను వచ్చి నెల రోజులు కూడా కాలేదు. మీ మనోభావాలను గుర్తించి రాజంపేటను జిల్లా క్రేంద్రం చేయించడంతో పాటు, అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుపై టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుతో స్పష్టమైన ప్రకటన చేయించిన నేను స్థానికేతరుడినా.. ఇక్కడే పుట్టి.. ఇక్కడే పెరిగి, ఇక్కడే ఉన్నత పదవులు పొంది, నాపై విమర్శలు చేస్తున్న వారు స్థానికులా.. విజ్ఞులైన రాజంపేట ప్రజలు ఆలోచించుకోవాలని టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం విమర్శించారు. సోమవారం రాజంపేట పట్టణం ఎగువగడ్డలో వడ్డెరలు, ముస్లింలు భారీ ఎత్తున టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాజంపేట టీడీపీ అభ్యర్థిగా తనను ప్రకటించిన వెంటనే, కొందరు కావాలని తనపై స్థానికేతరుడన్న వాదాన్ని తీసుకొచ్చారన్నారు. ఇక్కడే ఉండి, అన్ని విధాలా లబ్ధి పొంది రాజంపేటను సర్వనాశనం చేసిన వారు స్థానికులు ఎలా అవుతారని సూటిగా ప్రశ్నించారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమని, నారా చంద్రబాబునాయుడు రాజంపేటను వెనువెంటనే జిల్లా కేంద్రం చేస్తారని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. గెలుపొందకముందే తాను ఇచ్చిన మొట్టమొదటి హామీని నిలబెట్టుకున్నానని, ఇది తనకు తొలి విజయమని, తన జీవితంలో మరిచిపోలేని సంతోషదగ్గ అంశమన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం రావడం తథ్యమని, దీనిని ఎవ్వరూ ఆపలేరన్నారు. అందువల్లే రాజంపేటలో తాను అడుగుపెట్టిన నెలరోజుల నుంచి స్వచ్ఛందంగా ప్రజలు తనకు నీరాజనాలు పలుకుతున్నారన్నారు. మైనారిటీ నేత, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్పొరేసన్ డైరెక్టర్ గుల్జార్‌బాషా, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ ఎద్దల విజయసాగర్, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్.వి.రమణ, మాజీ కౌన్సిలర్ గుగ్గిళ్ల చంద్రమౌళి, జనసేన నేత కత్తి సుబ్బరాయుడు, ఆర్యవైశ్య సంఘ యువ నాయకుడు సనిశెట్టి రమేష్ తదితరులు మాట్లాడుతూ రాజంపేటలో సుగవాసి బాలసుబ్రమణ్యం ఘన విజయం సాధించడం ఖాయమని, ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బత్తల చిన్నయ్య చాకలి వెంకటయ్య, గుల్జార్, ప్రసన్న, అబీద్, కమాల్, షాహిద్ సత్తా, ఖదీర్ తదితరులతో పాటు 200 మంది వడ్డెరలు, ముస్లింలు తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరగా వారికి టీడీపీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ కౌన్సిలర్

రాజంపేట నియోజకవర్గ టీడీపీ నేత పోలి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎర్రబల్లికి చెందిన వైసీపీ కౌన్సిలర్ చప్పిడి శ్వేతారెడ్డి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం కండువా కప్పి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఆమె గెలుపొందారు. ఆమె కుటుంబానికి ఎర్రబల్లి, సాయినగర్ చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీ అనుచరగణం ఉంది, ఆమె టీడీపీ తీర్థం పుచ్చుకోవడంతో ఆ ప్రాంతంలో వైసీపీకి గట్టి దెబ్బ తగిలినట్లైంది. ఈ సందర్భంగా శ్వేతారెడ్డి మాట్లాడుతూ తాను తెలుగుదేశం పార్టీకి ఆకర్షితురాలినై ఆ పార్టీలో చేరానని, తన అనుచరులకు ఎటువంటి అన్యాయం జరగకుండా వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీపై ఉందని, ఇదే తన ప్రధాన కోరిక అన్నారు. అనంతరం బాలసుబ్రమణ్యం, పోలి సుబ్బారెడి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని గెలిపిస్తున్న మీ అందరికీ అన్నిరకాలుగా సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పసుపులేటి సుధాకర్, గీతాంజలి కళాశాల కరస్పాండెంటు ఎస్.వి.రమణ, మైనారిటీ నాయకులు గుల్జార్‌బాషా, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ ఎద్దల విజయసాగర్, బలిజ సంఘ జిల్లా అధ్యక్షుడు కె.ఎస్‌నరసింహ, సాయినగర్ టీడీపీ నాయకులు నీలి చెంగారావు, ఆర్యవైశ్య సంఘ యువ నాయకులు సనిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ గెలుపు.. బంగారు భవితకు మలుపు

- రాజంపేట టీడీపీ అబ్జర్వర్ దుర్గాప్రసాద్

కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు అని రాజంపేట టీడీపీ ఎన్నికల అబ్జర్వర్ దుర్గాప్రసాద్ తెలిపారు. సోమవారం రాజంపేట నియోజకవర్గ టీడీపీ నాయకుడు పోలి సుబ్బారెడ్డితో అయన కార్యాలయంలో దుర్గాప్రసాద్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాజంపేట నియోజకవర్గంలో భారీ మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను, ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించుకోవడానికి అనుసరించాల్సిన వ్యూహరచన చేశారు. జిల్లా కేంద్ర ప్రకటనతో టీడీపీ విజయం ఖాయమైందని, అదే విధంగా అన్నమయ్య ప్రాజెక్టు పూర్తి, మెడికల్ కళాశాల తెప్పిస్తారని, ప్రజలందరూ మరోసారి ఆలోచించి జగన్‌ను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పసుపులేటి సుధాకర్ పాల్గొన్నారు.

బూత్‌కమిటీ నాయకులతో చమర్తి సమావేశం

రాజంపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో తాళ్లపాక గ్రామానికి చెందిన పోలింగ్ బూత్‌ల గ్రామ కమిటీ అధ్యక్షులతో టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు భేటీ అయ్యారు. గూడూరు లక్ష్మీ నరసరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో చమర్తి మాట్లాడుతూ పరస్పర సమన్వయ సహకారంతో ఎన్నికల్లో ముందుకు సాగాలన్నారు. భవిష్యత్తు మనదేనని బూత్‌కమిటీ సభ్యులందరూ సమష్టిగా పనిచేసి భారీ మెజారిటీతో కూటమి అభ్యర్థులైన బాలసుబ్రమణ్యంను ఎమ్మెల్యేగా, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు జగదాబి పాండురాజు, గూడూరు జయసింహరాజు, రాజశేఖర్‌రాజు, కొమ్మినేని ప్రసాద్, వేమయ్య నాయుడు తదితరులు పఆల్గొన్నారు.

సుగవాసితో సీఆర్‌సీ భేటీ

రాజంపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంతో మాజీ మంత్రి, టీడీపీ నేత సి.రామచంద్రయ్య భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో విజయం సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. నియోజకవర్గ రాజకీయ పరిణామాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌సీ కుమారుడు విష్ణు, సీనియర్ నేత మాలేపాటి రామకృష్ణనాయుడు, న్యాయవాది సింగంశెట్టి కృష్ణకుమార్, సింగంశెట్టి గిరీష్‌కుమార్, మన్నూరు నాయకులు పోకల ప్రభాకర్, బండారు సుబ్బరాయుడు, బలిజపల్లె చిన్న, గునకల సుబ్బరాయుడు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

నేతలతో పోలి సుబ్బారెడ్డి సమావేశం

సిద్దవటం, టీడీపీ నేతలతో నియోజకవర్గ టీడీపీ నేత పోలి సుబ్బారెడ్డి సమావేశమయ్యారు. తన ఆధ్వర్యంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్న సింగిల్‌విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ సంజీవరెడ్డి, సర్పంచ్ శంకర్‌రెడ్డితో పాటు పలువురు కీలక నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పోలి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను 40 వేలు, బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ గెలుపుకోసం పాటుపడిన వారికి అన్ని విధాలా గౌరవం దక్కుతుందన్నారు.

ముస్లింల ఇంటింటి ప్రచారం

రాజంపేటటౌన్, ఏప్రిల్ 29: రాజంపేట పట్టణం ఉస్మాన్ నగర్‌లో సోమవారం ముస్లిం మైనారిటీ నేతలు ఎన్‌డీఏ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలపై కరపత్రాలను పంచిపెట్టారు. సైకిల్ గుర్తుపై ఓటువేసి సుగవాసి బాలసుబ్రమణ్యంను, కమలం గుర్తుపై ఓటు వేసి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మహిళలతో పాటు సయ్యద్ అలీ, ఎస్.రియాజ్ బాషా, కె.కమాల్, బుజ్జి, పఠాన్ మహమ్మద్ అలీ, సయ్యద్‌గఫూర్ సాహెబ్, ఎస్.రహంతుల్లా, సయ్యద్ జానీబాషా, జాఫర్‌సాబ్‌లు పాల్గొన్నారు.

గెలుపు కోసం సైనికులుగా పనిచేయాలి

సిద్దవటం, ఏప్రిల్ 29: టీడీపీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సైనికులుగా కృషి చేయాలని టీడీపీ నేత కుప్పాల వెంకటసుబ్బయ్య కోరారు. మండలంలోని నేకనాపురం ఎస్సీ కాలనీలో సోమవారం ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



సుండుపల్లెలో ఎమ్మెల్యే అభ్యర్థికి సైకిల్ బహుకరిస్తున్న మాలేపాటి సురేష్‌నాయుడు



సుండుపల్లెలో ర్యాలీలో మాట్లాడుతున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలసుబ్రమణ్యం



రాజంపేట టీడీపీ నాయకుడు పోలి సుబ్బారెడ్డితో భేటీ అయిన ఎన్నికల పరిశీలకుడు దుర్గాప్రసాద్



తాళ్లపాక నాయకులతో భేటీ అయిన టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు

అరాచక పాలనకు అంతం పలకాలి

నందలూరు, ఏప్రిల్ 29: రాష్ట్రంలో వైఎస్ జగన్ అరాచక పాలనకు అంతం పలకాలని ఎన్‌డీఏ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని నాగిరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలోని అరవపల్లె, బజారు, ఆర్‌ఎస్‌రోడ్డు, ఆర్ అండ్‌బీ బంగ్లా వెనుక వైపు తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కమలం గుర్తుకు ఓటేసి రాజంపేట పార్లమెంటరీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిని, బాలసుబ్రమణ్యం అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. టీడీపీ మండల అధ్యక్షుడు జంగంశెట్టి సుబ్బయ్య, బీజేపీ రాజంపేట అసెంబ్లీ కో-కన్వీనర్ డాక్టర్ అరిగె రాంప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఎద్దుల విజయసాగర్, నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ సూర్యనారాయణ, బీజేపీ మైనారిటీ మోర్చ రాష్ట్ర నాయకులు షబ్బీర్ అహమ్మద్, మైనారిటీ నాయకులు సయ్యద్ అమీర్, జంగంశెట్టి సుబ్రమణ్యం, బీజేపీ ఓబీసీ నాయకులు హిమగిరినాథ్, టీడీపీ నాయకులు మోడపోతుల రాము, సురేష్, నారపుశెట్టి శివయ్య, అసెంబ్లీ విస్తారక్, ఆదినారాయణ, మండెం నాగేంద్ర, మురళి తదితర నాయకులు, టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

టీడీపీ ప్రచార రథం అద్దాలు ధ్వంసం

- పరస్పర ఫిర్యాదులు - కేసు నమోదు

కడప(క్రైం), ఏప్రిల్ 29: కడప నగరం రామాంజనేయపురంలోని శ్రీరామ్‌నగర్‌కు చెందిన ఓ ఇంటి వద్ద టీడీపీకి చెందిన ప్రచార రథంలోని పాటల విషయమై స్థానిక ఇంటి యజమాని, ప్రచార రథం డ్రైవరుకు మధ్య చిన్నపాటి వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో స్థానికుడు చంద్రహాస్ రాయి తీసుకుని ప్రచార రథం వాహనం అద్దంపై విసరడంతో అద్దం పగిలింది. ఈ విషయమై ఇరువర్గాలు పరస్పర ఫిర్యాదులు చేసుకోవడంతో ఇరువురు ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేశారు. రిమ్స్ సీఐ రామచంద్ర వివరాల మేరకు.. శ్రీరామ్‌నగర్‌లో చంద్రకాంత్ ఇంటివద్ద పెళ్లి వేడుకలు జరుగుతున్నాయి. అదే సమయంలో టీడీపీకి చెందిన ప్రచార రథం అక్కడకు చేరుకుంది. ప్రచార రథంలో మైకుసౌండ్ ఎక్కువ వస్తుండడంతో ఆ ఇంటి యజమాని పెళ్లి వేడుకలు జరుగుతున్నాయని, కాస్త సౌండ్ తగ్గించాలంటూ సూచించారు. దీంతో డ్రైవర సుధాకర్, ఇంటి యజమాని చంద్రకాంత్ మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో చంద్రకాంత్ రాయి తీసుకుని వాహన అద్దంపై విసరడంతో అద్దం ధ్వంసమైనట్లు తెలిపారు. ఇరువురు ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేశామని, కేవలం పెళ్లి వేడుకల కారణంగా సౌండ్ విషయమై ఇరువురి మధ్య మాటా మాటా పెరిగి గొడవ జరిగింది తప్ప, ఈ సంఘటనకు రాజకీయ పార్టీలకు ఎలాంటి సంబంధం లేదని సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ప్రసాద్‌బాబు

నందలూరు, ఏప్రిల్ 29: కారు ఢీకొనడంతో ఓ వృద్ధుడు మృతి చెందాడు. హైదరాబాదు నుంచి తిరుపతికి వెళుతున్న కారు, పుల్లంపేట నుంచి కడపకు వెళుతున్న మోపెడ్‌ను ఢీకొనడంతో యాపరాల ప్రసాద్‌బాబు (60) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కడప ఆర్టీసీ కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తించారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ మహమ్మద్ అబ్దుల్ జహీర్ పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వన్‌స్టాప్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- సీనియర్ సివిల్ జడ్జి బాబాఫక్రుద్దీన్



రిజిస్టర్లను పరిశీలిస్తున్న జడ్జి బాబాఫక్రుద్దీన్

కడప(రూరల్), ఏప్రిల్ 29: ఆపదలో ఉన్న మహిళలు వన్‌స్టాప్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ సెక్రటరీ బాబాఫక్రుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం రిమ్స్ ఆవరణంలోని వన్‌స్టాప్ సెంటర్‌ను విజిట్‌చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుగూ వన్‌స్టాప్ సెంటర్ ద్వారా పలు రకాల సేవలను అందించడం జరుగుతోందన్నారు. ఇక్కడ చట్టపరమైన సలహాలు, పోలీస్ సహాయం, మానసిక సలహాలు, వైద్యసహాయం, తాత్కాళిక ఆశ్రయం లాంటి సేవలు ఉంటాయన్నారు. గృహహింస, అత్యాచారాలు, లైంగిక వేదింపులు, యాసిడ్‌దాడులు, మహిళ అక్రమరవాణా, బాలలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, కిడ్నాప్, సైబర్ నేరాలు, వరకట్న వేదింపులు తదితర వాటిపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. అనంతరం వన్‌స్టాప్ సెంటర్‌లోని రిజిస్టర్లను పరిశీలించారు.


ఖాతాదారులకు నాణ్యమైన సేవలు

- ఏపీజీబీ జనరల్ మేనేజర్ సత్యప్రకాష్ సింగ్

కడప(మారుతీనగర్), ఏప్రిల్ 29: తమ బ్యాంక్ ఖాతాదారులకు నాణ్యమైన సేవలను అందించడమే లక్ష్యంగా ముస్ముందుకు సాగుతున్నట్లు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ (ఏ.పి.జి.బి) స్పాన్సర్ బ్యాంక్ అయిన కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ సత్యప్రకాష్ సింగ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మరియాపురం సమీపంలో గల ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంక్ అందిస్తున్న డిపాజిట్లపై అధిక వడ్డీని, అన్ని రకాల సాంఘీక సంక్షేమ పథకాలను, ఆధునిక సాంకేతిక మాధ్యమాలు, ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో అన్ని రకాల రుణ సదుపాయాలను ఖాతాదారులకు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇదిలా వుండగా ఇతర వాణిజ్య బ్యాంకులతో సమానంగా డిజిటలైజేషన్ ప్రక్రియలో తమ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ముందుకు కొనసాగుతున్నదన్నారు. ప్రధానంగా బ్యాంక్ సర్వతోముఖాభివృద్ధికి సిబ్బంది నిజాయితీగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. సమావేశంలో బ్యాంక్ జీఎం కె.విజయ భాస్కర్, ఆర్.గిరి, పి.ఆర్. పడగెట్వర్, సంజీవప్ప, పి.రాజేంద్రన్, రంజిత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న సత్యప్రకాష్‌సింగ్



బ్యూటీషియన్ కోర్స్
కేవలం 4999/-లకే బ్యూటీషియన్ కోర్స్ నేర్పించి,సర్టిఫికేట్ ఇవ్వబడును. టైలరింగ్, మగ్గం వర్క్ నేర్పబడును. డి.సి.రోడ్, కడప. సెల్ : 85550 66584
Ajc-188756

కావలెను
కడప నగరంలో BKM Street నందు ప్రముఖ జ్యువెలర్స్ షాపులో సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. అనుభవము వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. కడప లోకల్ వారు కావలెను. Cell : 98491 65727, 78422 25768
Ajc-185430

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA-176992

UTI MUTUAL FUND
ప్రతినెల రూ.24,000 లు 60 నెలలు ఆ తరువాత 3 నెలలకు ఒకసారి రూ.50,000 లు. 20 సార్లు ఆ తరువాత పెంచుకొనవచ్చు లేదా NAV ఆధారముగా మొత్తం తీసుకొనవచ్చు. పథకముల యొక్క R-O-M OD చూడండి. MFD,Cell: 98660 99827
Ajc-188979

WANTED TEACHERS
నవోదయ/సైనిక్ స్కూల్‌నందు పనిచేయుటకు టీచర్లు, హాస్టల్ టీచర్లు, వార్డెన్లు, P.R.O.లు కావలెను. ఆకర్షణీయమైన జీతము సంప్ర. శ్రీ దిన్నెపాటి బసిరెడ్డి వికాస్ స్కూల్, ఊటుకూరు, కడప.. 93909 21596
Ajc-188555


UTI ITSL IT PAN CARD
GOVERNMENT OF INDIA, Fresh, Corrections, Pan Aadhar Linking, Searching Pan Number and others చేయబడును. ప్రభుత్వ రుసుముతో సరియైన రుజువులతో సంప్రదించండి. AVS Chandra Reddy, MSc, MEd, AMFi, MFD & PSA, Near Tirumala Hospital, Kadapa, 95152 88917
Ajc-000

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

తంబళ్లపల్లె రాజకీయాల్లో...
టీఎన్, కలిచెర్ల ముద్ర

తంబళ్లపల్లెను శాసించిన వైనం ● ఇద్దరు మహిళలు..రెండేసిసార్లు ఎన్నిక

రాజకీయ ఎత్తులు, పైఎత్తులు, పరస్పర సహకారాలు వారి సొంతం ● శంకర్ రాకతో భూస్వామ్య కుటుంబాలకు చెక్



మదనపల్లె, ఏప్రిల్ 29: తంబళ్లపల్లె రాజకీయాల్లో టీఎన్, కలిచెర్ల కుటుంబీకులు ప్రత్యేక ముద్ర వేసుకున్నాయి. రాజకీయంగా ఎత్తులకు పైఎత్తులు, పరస్పర సహకారాలు వీరిదే అగ్రస్థానంగా ఉండేది. భూసాములైన వీరినడుమే తంబళ్లపల్లె రాజకీయాలు తిరుగాడేవి. స్వాతంత్రం రాకముందు నుంచీ తంబళ్లపల్లె నల్లపరెడ్డిగారి కుటుంబీకులదే అగ్రస్థానం. ఉమ్మడి చిత్తూరు జిల్లా, ఉమ్మడి కడప జిల్లాలో చట్టసభలకు ఇద్దరు మహిళలు రెండేసి పర్యాయాలు ఎన్నికైన ఘనత కూడా వీరిదే. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని చట్టసభలకు ఏకగ్రీవంగా ఎంపికైన ఘనత కూడా టీఎన్ కుటుంబానిదే. ఇక్కడ ఆది నుంచీ టీఎన్, కలిచెర్ల కుటుంబాల మధ్య రాజకీయ పోరు నడిచింది. టీఎన్, కలిచెర్ల కుటుంబాలకు రాజకీయవేదిక అయిన తంబళ్లపల్లె నియోజకవర్గం 1955లో ఏర్పాటైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ తంబళ్లపల్లెకు 15సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరుసార్లు, టీడీపీ నాలుగుసార్లు, వైసీపీ ఒకసారి, స్వతంత్రపార్టీ ఒకసారి నెగ్గాయి. ముగ్గురు ఇండిపెండింట్లు విజయం సాధించడం విశేషం. నియోజకవర్గం ఏర్పడిన మొదటి సారిగా తంబళ్లపల్లెకు చెందిన టీఎన్ వెంకట సుబ్బారెడ్డి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇద్దరు మహిళలు రెండేసి పర్యాయాలు ఎమ్మెల్యేలుగా గెలుపొందడం తంబళ్లపల్లె నియోజక వర్గం ప్రత్యేకత. ఈ నియోజకవర్గంలో తండ్రీ కొడుకులు కలిచెర్ల నరసింహారెడ్డి, కలిచెర్ల ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యేలుగా గెలుపొందడం విశేషం. టీఎన్, కలిచెర్ల కుటుంబాల తర్వాత చెప్పుకోదగ్గ కుటుంబం ఏవీ ఉమాశంకర్‌రెడ్డిది. ఈ నియోజకవర్గంలో రెడ్ల ఆధిపత్యానికి గండికొడుతూ 2014లో టీడీపీ నుంచి జి.శంకర్‌యాదవ్ విజయం సాధించారు.

టీఎన్‌కుటుంబం రాజకీయ నేపథ్యం..

టీఎన్ కుటుంబాలకు రాజకీయ ఆద్యుడు టీఎన్‌రామకృష్ణారెడ్డి. 1925లో జస్టిస్ పార్టీతో రాజకీయ రంగప్రవేశం చేసి కాంగ్రెస్ రాజకీయ ఉద్దండుడు ఎం.అనంతశయనంతో పోటీపడి ఓడిపోయారు. 1933లో చిత్తూరు జిల్లా బోర్డు అధ్యక్షుడిగా, 1937లో ఉమ్మడి మద్రాస్ శాసనసభ్యుడిగా పోటీ చేసి గెలుపొందారు. టీఎన్ రామకృష్ణారెడ్డి సోదరుని కుమారుడు టీఎన్‌విశ్వనాథరెడ్డి 1952లో కాంగ్రెస్ నుంచి ఉమ్మడి మద్రాస్ ఎంపీగా ఏకగ్రీవంగా ఎన్నికవగా, 1962లోనూ మరో సారి ఎన్నికయ్యారు. 1964లో టీఎన్‌నాగిరెడ్డి జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా, ఆయన కుమారుడు టీఎన్‌రఘు రామిరెడ్డి మదనపల్లె సమితి అధ్యక్షుడిగా, టౌన్ బ్యాంకు ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. మాజీ రాష్ట్రపతి నీలం సంజీవ రెడ్డితో టీఎన్‌నాగిరెడ్డి వియ్యం అందుకున్నారు. టీఎన్ శ్రీనివాసులురెడ్డి భార్య టీఎన్ ప్రమీలమ్మ తంబళ్లపల్లె తొలిమండల అధ్యక్షు రాలిగా విజయం సాధించారు.

అధిపత్యపోరు వారిదే..!

నియోజకవర్గంలో టీఎన్, కలిచెర్ల కుటుంబాల మధ్య ఏళ్ల తరబడి రాజకీయ ఆధిపత్య పోరు సాగింది. 1962లో కలిచెర్ల నరసింహారెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయగా, అప్పటికే రెండుసార్లు విజయం సాధించిన టీఎన్‌వెంకటసుబ్బారెడ్డి ఓటమి చెందారు. 1967లో కలిచెర్ల సుధాకర్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయగా, కాంగ్రెస్ అభ్యర్థి టీఎన్ అనసూయమ్మ గెలుపొందారు. తర్వాత 1972లో రెండుగా చీలిన కాంగ్రెస్‌లో ప్రత్యర్థులు టీఎన్‌అనసూయమ్మ కొత్త కాంగ్రెస్ నుంచి, రెడ్డి కాంగ్రెస్ నుంచి కలిచెర్ల సుధాకర్‌రెడ్డి పోటీచేయగా, అనసూయమ్మ విజయం సాధించారు. 1978లో జనతాపార్టీ అభ్యర్థిగా కలిచెర్ల సుధాకర్ రెడ్డి పోటీచేస్తే, టీఎన్ కుటుంబం రెడ్డికాంగ్రెస్ అభ్యర్థి ఎం.వి.కృష్ణారెడ్డిని బలపరిచింది. ఇదే ఎన్నికల్లో ఆవుల మోహన్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి విజయం సాధించారు. ఈ ఎన్నికల తర్వాత టీఎన్, కలిచెర్ల కుటుంబాల మధ్య రాజకీయ ఒప్పందం కుదిరింది. ఈనేపథ్యంలో 1983లో కొత్తగా వచ్చిన టీడీపీ తరపున ఏవీఉమాశంకర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా ఆవుల మోహన్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా టీఎన్ శ్రీనివాసులురెడ్డి మధ్య ఏర్పడిన త్రిముఖ పోటీలో శ్రీనివాసులురెడ్డి విజయం సాధించారు. తదనంతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో వీరి కుటుంబాల మధ్య సఖ్యత కొరవడింది. 1985, 1989లలో జరిగిన ఎన్నికల్లో టీఎన్‌కుటుంబం కాంగ్రెస్ తరఫున పోటీచేసినా గెలవలేకపోయింది. కొత్తగా టీడీపీ ఆవిర్భవించడం, బహుజనుల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. దీంతో రెండు కుటుంబాల మధ్య జరుగుతున్న రాజకీయ మార్పిడికి తెరపడింది. ఈక్రమంలో టీఎన్, కుటుంబం రాజకీయాలకు దూరంగా ఉండగా, 2014 ఎన్నికల వరకూ కలిచెర్ల కుటుంబం ప్రత్యక్ష రాజకీయాల్లో కొంతప్రభావం చూపినా అదే ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గీయుడు జి.శంకర్‌యాదవ్ గెలుపుతో కలిచెర్ల కుటుంబం పూర్తిగా దూరం అవడమే కాదు భూస్వామ్య కుటుంబాల చరిత్రను బద్దలు కొట్టారని చెప్పవచ్చు.

తంబళ్లపల్లె నియోజకవర్గం

గణాంకాలు...

నియోజకవర్గం పేరు: తంబళ్లపల్లె
మండలాలు: తంబళ్లపల్లె, ములకలచెరువు, బి.కొత్తకోట, కురబలకోట, పెద్దతిప్పసముద్రం, పెద్దమండ్యం
స్త్రీలు : 1,13,804 మంది
పురుషులు: 1,10,308 మంది
ఇతరులు: 12 మంది
మొత్తం ఓటర్లు : 2,24,124 మంది



1952	టీ ఎన్ వెంకటసుబ్బారెడ్డి	కాంగ్రెస్
1955	టీ ఎన్ వెంటకసుబ్బారెడ్డి	ఏకగ్రీవం...
1962	కే నరసింహారెడ్డి	స్వతంత్రం
1967	టీ ఎన్ అనసూయమ్మ	కాంగ్రెస్
1972	టీ ఎన్ అనసూయమ్మ	కాంగ్రెస్
1978	ఆవుల మోహన్‌రెడి	కాంగ్రెస్
1983	టీ ఎన్ శ్రీనివాసులురెడ్డి	స్వతంత్రం
1985	ఏ వీ లక్ష్మీదేవమ్మ	టీడీపీ
1989	కలిచెర్ల ప్రభాకర్‌రెడ్డి	స్వతంత్రం
1994	ఏ వీ లక్ష్మీదేవమ్మ	టీడీపీ
1999	కలిచెర్ల ప్రభాకర్‌రెడి	కాంగ్రెస్
2004	కలిచెర్ల ప్రభాకర్‌రెడ్డి	కాంగ్రెస్
2009	ఏ వీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి	టీడీపీ
2014	జి.శంకర్‌యాదవ్	టీడీపీ
2019	పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి	వైసీపీ

బలమైన సెంటిమెంట్


సుగవాసి బాలసుబ్రమణ్యంకు దిష్టి తీస్తున్న మహిళ

రాజంపేట, ఏప్రిల్ 29: నేటి కంప్యూటర్ యుగంలోనూ తరతరాలుగా వస్తున్న కొన్ని సెంటిమెంట్లు బలపడంతనే ఉన్నాయి. రాజంపేట టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంకు ఊరూరా ఎర్రనీళ్లతో దిష్టి, గుమ్మడి కాయలు కొట్టి దిష్టితీయడం జరుగుతోంది. సామాన్యుడి నుంచి ఐఏఎస్ వరకు ఈ సెంటిమెంటును మాత్రం వీడడం లేదు. ఏదైనా కార్యం జరిగినా పెళ్ళిళ్లు, పేరంటాలు, ఉత్సవాలు, ఒక్కటేంటి చిన్నపిల్లలు బడికి పోవడాలు, రావడాలు, విదేశీ యాగమనాలు, రాజకీయ నేతలు పదవులు పొందే సందర్భాల్లో దిష్టితీయడమన్నది ఒక పెద్ద సంప్రదాయమై పోయింది. పెద్దపెద్ద చదువులు చదువుకున్న డాక్టర్లు, ఇంజనీర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు ఇలా చెప్పుకుంటూ పోతే ఈ దిష్టి తీయడం, తీయించుకోవడం పరిపాటిగా మారిపోయింది. ఈ దిష్టి అనేక రకాలుగా తీస్తుంటారు. పొరక పుల్లలు, ఉప్పుతోనూ, ఎర్రనీళ్లు, వెంట్రుకలతోనూ, కొబ్బరితోనూ, చెప్పులతోనూ, గుమ్మడికాయలు, టెంకాయలు, నిమ్మకాలు ఇలా ఆయా ప్రాంతాలను బట్టి దిష్టి తీస్తుంటారు. ఈకోవలోనే ప్రస్తుత ఎన్నికల సమయంలో అభ్యర్థుల ప్రచా రాల సందర్భంగా తమ అభ్యర్థులు గెలుపొందాలని, పదిమంది కళ్లు అతనిపై పడకూడ దని, పడితే అది దిష్టి అని, ఈ దిష్టి వల్ల అనర్థాలు జరుగుతాయని పలు రూపేణా ఈ దిష్టిని తీస్తుంటారు. ఏదైతేనేం ఇంతటి కంప్యూటర్ టెక్నాలజీలో ఈ దిష్టి అనేది మరింత బలపడటం ఒకింత ఆశ్చర్యాన్ని గురిచేస్తోంది.

సీఎం వస్తున్నారనీ... డివైడర్లపై వేటు

మైదుకూరు, ఏప్రిల్ 29: మొదటి నుంచీ జగన్ విధ్వంస పాలన సాగిస్తున్నారని పలువురు విమర్శించేవారు. అంతేకాకుండా ఆయన పర్యటన ఎక్కడ జరిగినా ఆ ప్రాంతంలో చెట్లను తొలగించడం ఆనవాయితీగా మారింది. దీన్ని చూస్తే జగన్ పచ్చదనంపై పగబట్టినట్లు అనుమానాలున్నాయి. ప్రస్తుతం మంగళవారం స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులో జగన్ ప్రచారసభ నిర్వహిస్తు న్నారు. అక్కడ రోడ్డు మధ్యలో ఉన్న డివైండర్‌పై వేటు పడింది. డివైండర్లలో మలుపు వద్ద దాదాపు 6 అడుగుల మేరకు రెండు ప్రాంతాల్లో పగలు గొట్టారు.


మలుపు వద్ద డివైడర్‌ను పగలగొట్టిన దృశ్యం

ప్రచారానికి పరిమితులు ఉన్నాయి

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 29: ఎన్నికల్లో పర్యావరణ చట్టాలు, నిబంధనలను నేతలంతా పాటించాలి. మైకుల గోలతో హోరెత్తిస్తే చట్టం తన పని తాను చేసుకుంటుంది. డీజే సౌండ్, పెద్దపెద్ద స్పీకర్లతో గోల చేస్తే శబ్ద కాలుష్యం కింద కేసులు పెడతామని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఏఏ ప్రాంతాల్లో ఎంత శబ్దం అనుమతిస్తారనే వివరాలు ఇలా ఉన్నాయి. ప్రచారంలో నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా, జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంది. ఆయా ప్రాంతాల్లో ఉండాల్సిన శబ్ద తీవ్రత నివాస ప్రాంతాల్లో 45 నుంచి 55 డెసిబుల్స్, వైద్యశాలలు, విద్యాలయాలు, న్యాయస్థానాల సమీపంలో 40 నుంచి 50 డెసిబుల్స్, వ్యాపార ప్రాంతాల్లో 55 నుంచి 65, పారిశ్రామిక ప్రాంతాల్లో 70 నుంచి 75 డెసిబుల్స్ మించి శబ్దం చేయకూడదు.

వారెవ్వా...

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం

పెద్దమండ్యం, తంబళ్లపల్లె రోడ్‌షోలో బాలకృష్ణ డూప్


పెద్దమండ్యం రోడ్‌షోలో డూప్ బాలకృష్ణ, టీడీపీ నేతలు

పెద్దమండ్యం, ఏప్రిల్ 29: రాష్ట్రంలో టీడీపీ అధికారంలో రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తారని టీడీపీ మ్యానిఫెస్టో అంశాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు తెలియజేయాలని తంబళ్లపల్లి టీడీపీ జనసేన బీజేపీ నేతలు విశ్వనాథరెడ్డి, వేణు గోపాల్‌రెడ్డి, గంగాధర పేర్కొన్నారు. తంబళ్లపల్లి కూటమి అభ్యర్థి దాసరిపల్లి జయ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కూటమి ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి గెలుపు కోసం పెద్దమండ్యంలో సోమవారం డూప్ బాలకృష్ణ రోడ్ షో నిర్వహించారు. అధిక సంఖ్యలో టీడీపీ జనసేన బీజేపీ నేతలు డూప్ బాలకృష్ణకు ఘన స్వాగతం పలికారు. పెద్దమండ్యంలో ప్రధాన రహదారుల్లో రోడ్డు షో జరిగింది. అనంతరం పెద్దమండ్యంలో కూటమి నేతలు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కూటమి మండల నేతలు గంగాధర, ప్రభాకర రెడ్డి, నాగేశ్వరరెడ్డి, బాబురెడ్డి, తుమ్మల మహేశ్వర, రెడ్డిబాషా, చలపతి, పవన్‌కుమార్ రెడ్డి, సాంబ, మోహన, రమణ, శివారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ పథకాలతో జీవితాల్లో వెలుగు

తంబళ్లపల్లె, ఏప్రిల్ 29: టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతుందని టీడీపీ నేతలు అన్నారు. సోమవారం టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు డూప్ బాలకృష్ణతో కలసి తంబళ్లపల్లె మండల కేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా డూప్ బాలకృష్ణ ప్రచార రథంపై నుంచి అచ్చం బాలకృష్ణ లాగా హావాబావాలు ప్రదర్శిస్తూ రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకులు టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలుచేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా జయచంద్రారెడ్డిని, కమలం గుర్తుకు ఓటేసి ఎంపీగా కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు మాజీ జడ్పీటీసీ రామచంద్ర, సాంబశివారెడ్డి, శంకర్‌రెడ్డి, రాజారెడ్డి, వీరాంజనేయులు, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన పార్టీల అభ్యర్థుల పేరుతో డమ్మీ అభ్యర్థుల పోటీ

● తలపట్టుకుంటున్న అభ్యర్థులు



మదనపల్లె టౌన్, ఏప్రిల్ 29: ఎన్నికల బరిలో నిలిచే ప్రధాన పార్టీల అభ్యర్థులను ఎలాగైనా ఓడించాలని ప్రత్యర్థులు ఎత్తులు వేస్తున్నారు. ఇది గమనించిన ప్రత్యర్థు లు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా మదనపల్లె, తంబళ్లపల్లె నియోజక వర్గాల్లో టీడీపీ, వైసీపీ అభ్యర్థుల పేర్లను పోలిన ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు తలలు పట్టుకున్నారు. మదనపల్లె టీడీపీ అభ్యర్థిగా ఎం.షాజహాన్‌బాషా పోటీలో వుండగా షాజహాన్ పేరు గల అభ్యర్థిని ప్రత్యర్థులు పోటీలో నిలిపారు. దీంతో ఓటరు ఈవీఎంలో పేరు చూసి ఓటు వేసే సమయంలో తికమకపడే అవకాశం వుంది. వైసీపీ అభ్యర్థి ఎస్.నిస్సార్‌అహ్మద్ పోటీ చేస్తుండగా షేక్ నిస్సార్ అహ్మద్ పేరిట ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి ఎన్నికల బరిలో నిలిచారు. తంబళ్లపల్లె నియోజవర్గంలో టీడీపీ అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి పోటీలో వుండగా ప్రత్యర్థులు డి.జయ చంద్రారెడ్డి పేరుగల వ్యక్తితో ఇండిపెండెంట్‌గా ఎన్నికల బరిలో నిలిపారు. ఇదిలా వుండగా వైసీపీ అభ్యర్థి పి.ద్వారకనాథరెడ్డి ఎన్నికల పోటీలో వుండగా వై.ద్వారకనాథరెడ్డి పేరుగల వ్యక్తిని ప్రత్యర్థులు ఎన్నికల బరిలో నిలిపారు. మొత్తం మీద ఈవీఎంలో ఒకే పేర్లు రెండేసి వుండడంతో ఓటర్లు కన్‌ఫ్యూజ్ అయ్యే అవకాశం వుంది. కాకపోతే పోలింగ్ రోజున ఓటర్లు గుర్తులను చూసి ఓట్లు వేస్తే ఏ సమస్యా వుండదు.

శిలాఫలకాలతో సరి...!

● వెక్కిరిస్తున్న రాజోలి శిలాఫలకం
● మళ్ళీ నిన్ను నమ్మం జగన్
● ఎందుకొస్తున్నావ్ జగనా...?


వెక్కిరిస్తున్న రాజోలి జలాశయం శిలాఫలకం



మైదుకూరు, ఏప్రిల్ 29: ముఖ్యమంత్రిగా జగన్ హామీలన్నీ ఒక మాయ కనికట్టు అని పలువురు ఎన్నికల పరిశీలకులు విమర్శిస్తున్నారు. రాజోలి జలాశయానికి అటు తండ్రి రాజశేఖర్‌రెడ్డితో పాటు ఇటు సీఎం జగన్ శంకుస్థాపన చేసిన శిలాఫలాలు ఇప్పటికీ వెక్కిరిస్తున్నాయి. పనులు కాసింత దూరం కూడా వెళ్లకుండా అలాగే నిలబడి పోయాయి. సార్వత్రిక ఎన్నికలు మళ్లీ వచ్చాయి. సీఎం జగన్ మంగళవారం ఎన్నికల ప్రచార నిమిత్తం మైదుకూరుకు వస్తున్నారు. దీంతో నియోజకవర్గ ప్రజలు రాజోలి జలాశయం సహా కుందూ ఎత్తిపోతల పథకం, మైదుకూరులో కేపీ ఉల్లి పరి శోధన సంస్థ, శీతల గిడ్డంగులు, మైదుకూరు అభివృద్ధి, సుందరీకరణ పేరుతో రూ.215 కోట్లతో అంచనాలు వేశారు. కానీ ఒక్క పని కూడా వైసీపీ ప్రభుత్వంలో ముందుకు సాగలేదు. మైదుకూరు పేరుకే మున్సిపాలిటీ అయినా ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోలేక పోవడంతో నియోజకవర్గ ప్రజలు ఆగ్రహిస్తున్నారు.

2019 డిసెంబరు 23న దువ్వూరు మండలం పెద్ద జోన్నవరం వద్ద శంకుస్థాపన రోజున సీఎం జగన్ అన్న మాటలివి...

'కుందూ నదిపై ఎత్తిపోతల పథకం ఏర్పాటు కోసం అక్షరాల రూ.564 కోట్లు కేటాయిస్తున్నాం. 8 టీఎంసీల నీటిని ఎస్ఆర్ 1 ద్వారా బ్రహ్మంసాగర్ జలాశయాన్ని నింపుతాం. దీనికింద 90 వేల ఎకరాలు సహా 72 చిన్న నీటి పారుదల చెరువుల కింద 35 వేల ఎకరాలు ఆయకట్టు స్థిరీకరిస్తున్నాం. అంతేగాక మైదుకూరు, బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో లక్షాలాది మందికి సురక్షిత తాగునీటి ఢోకా లేకుండా చేయబోతున్నాం. ఆర్టీపీపీకి కూడా 1.4 టీఎంసీల నీటిని పుష్కలంగా అందించవచ్చు.'


అదే రోజు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి సభలో మాట్లాడుతూ 'మైదుకూరు, బద్వేలు సస్యశ్యామలం చేసేందుకు సీఎం జగన్ ఎత్తిపోతల పథకంను శం కు స్థాపన చేశారు. ఈ పనులకు ఖచ్చితంగా నెల రోజుల్లోపే ప్రారంభి, వచ్చే మూడేళ్లలో పూర్తి చేసి రైతులకు రెండు కార్లకు నీళ్ళివ్వడంతో పాటు రైతులు సుఖ శాంతులతో ఉండేలా చేస్తాం'

ఒకరు రాష్ట్రానికే సీఎం, మరొకరు మైదుకూరు నియోజకవర్గం బాస్ ఇలా ఇద్దరూ మాట ఇచ్చి మడమ తిప్పారు.

వర్షాభావంతో తెలుగుగంగ రిజర్వాయర్‌కు అధికారులు నీరివ్వలేక పోయారు. దువ్వూరు మండలం పెద్ద జొన్నారం వద్ద కుందూ నదిపై ఎత్తి పోతల పథకం ఏర్పాటు చేసి ఉంటే తెలుగు గంగ రెండు ఉప జలాశయాలు బ్రహ్మంసాగర్‌లోనూ జలకళ ఉండేది. దువ్వూరు మండలం చల్లబసాయిపల్లె వద్ద ఉన్న 1వ ఉప జలాశయంలో 2.133 టీఎం సీలు నీరు నిల్వ, మైదుకూరు మండలం గంజికుంట వద్ద ఉన్న 2వ జలాశ యంలో 2.44 టీఎంసీల నీరు, బి మఠం ఉద్ద బ్రహ్మంసాగర్‌లో 17.73 టీఎంసీల నీరు నిల్వ చేసుకు నే అవకాశముంది. అయితే పాలకుల నిర్లక్ష్యంగా ఉపజలాశయాల్లో 0.2 నుంచి 0.5, బ్రహ్మంసాగర్‌లో 4 టీఎంసీల నీటి నిల్వ చేసుకోలేపోతున్నాం. అదే ఎత్తి పోతల ఏర్పాటు చేసి ఉంటే నీటి నిల్వ పుష్కలంగా ఉండడం, తాగు, సాగు నీటికి ఢోకా ఉండేది కాదు. శంకు స్థాపన చేసి నాలుగున్నరేళ్లవుతున్నా ఇంత వరకూ ఆ పనులు ఊసే లేదు. టెండరు దక్కించుకున్న కాంట్రాక్టరు పనులు అప్పగించ లేదు. 48 ఎకరాలు భూసేకరణ చేయాల్సియుండగా అదీ కూడా స్థితీగతి లేకుండా పోయింది. సీఎం జగన్, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఇద్దరూ మాట ఇచ్చి తప్పారు. !

రాజోలి జలాశయందీ అదే దారి...

2008 డిసెంబరు 23న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాజోలి రిజర్వాయర్ నిర్మాణం కోసం శంకు స్థాపన చేశారు. ఆయన హయాంలో నిర్మించక పోవడంతో, అధికారం కోసం పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం తిరిగి ఎత్తి పోతల పథకం శంకుస్థాపన రోజే రాజోలి ఆనకట్ట వద్ద జలాశయం నిర్మించేందుకు జగన్ శంకుస్థాపన చేశారు. ఇందుకు రూ. 1357.20 కోట్ల అంచనాతో 2.95 టీఎంసీల సామర్థ్యంతో జలాశయం నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. అయితే పదవీకాలం ముగుస్తున్నా నేటికీ పనులు ప్రారంభం కాలేదు. శిలా పలకంలో మాత్రం 91 వేల ఆయకట్టు స్థిరీకరణకు 2.95 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజక్టు నిర్మించే విధంగా పేర్కొంది. కాని ఆ శిలా ఫలకం ఇప్పటికీ వెక్కిరిస్తోంది. జగనన్నా !


ఉపజలాశయం (ఫైల్ ఫొటో)

జన చైతన్యం

బరిలో వీరు



సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎవరనేది సోమవారం సాయంత్రానికి లెక్క తేలింది. అసెంబ్లీ, పార్లమెంటు బరిలో 97 మంది ఉన్నారు. జిల్లాలోని చిత్తూరు పార్లమెంటు స్థానానికి 51, ఏడు అసెంబ్లీ స్థానాలకు 224 వెరసి 275 నామినేషన్లు వచ్చాయి. నామినేషన్ల పరిశీలన ముగిశాక పార్లమెంటు స్థానానికి 21మంది, అసెంబ్లీ స్థానాలకు 83 మంది కలిపి 104 మంది అభ్యర్థులు మిగిలారు. ఇక, చిత్తూరు పార్లమెంటు స్థానానికి ఇద్దరు, అసెంబ్లీ స్థానాలకు ఐదుగురు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో బరిలో 97 మంది మిగిలారు. వీరిలో చిత్తూరు పార్లమెంటుకు 19 మంది, ఏడు అసెంబ్లీ స్థానాలకు 78 మంది పోటీలో ఉన్నారు. అత్యధికంగా పలమనేరు అసెంబ్లీ నియోజకవర్గంలో 14 మంది, ఆ తర్వాత కుప్పం, చిత్తూరులో 13 మంది, పూతలపట్టులో 12, జీడీనెల్లూరులో 11, పుంగనూరులో 8, అత్యల్పంగా నగరిలో ఏడుగురు పోటీలో ఉన్నారు.

ఆర్కే రోజా.. కే రోజా

నగరి అసెంబ్లీలో వైసీపీ తరపున మంత్రి ఆర్కే రోజా పోటీలో ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా కే రోజా పోటీలో ఉన్నారు.

- చిత్తూరు కలెక్టరేట్

చిత్తూరు (ఎంపీ)

టీడీపీ	వైసీపీ	కాంగ్రెస్	ఇతరులు
దగ్గుమళ్ళ ప్రసాదరావు	ఎన్. రెడ్డెప్ప	ఎం. జగపతి	స్వతంత్రులు : 13 బీఎస్పీ : విజయ్ కుమార్ నేషనల్ మహా సభ : జానకి రామారావు సమాజ్‌వాది : అభినవ విష్ణు
			మొత్తం : 19

కుప్పం

టీడీపీ	వైసీపీ	కాంగ్రెస్	ఇతరులు
నారా చంద్రబాబునాయుడు	కేఆర్‌జే.భరత్	ఆవుల గోవిందరాజులు	స్వతంత్రులు : 4 బీఎస్పీ : గణేష్ వీసీకే పార్టీ : గోవిందప్ప జైభారత్ నేషనల్‌పార్టీ : రూప మరో మూడు పార్టీల నుంచి ముగ్గురు
			మొత్తం : 13 మంది

చిత్తూరు (అసెంబ్లీ)

టీడీపీ	వైసీపీ	కాంగ్రెస్	ఇతరులు
జీసీ జగన్మోహన్	ఎంసీ విజయానంద రెడ్డి	జి.టికారాం	స్వతంత్రులు : 6 బీఎస్పీ : బి.గంగులయ్య అఖిల భారతీయజనసంఘ్ : బీకే రమణారెడ్డి ఎస్పీ : వి.సరిత
			మొత్తం : 13 మంది

పూతలపట్టు

టీడీపీ	వైసీపీ	కాంగ్రెస్	ఇతరులు
మురళీమోహన్	సునీల్ కుమార్	ఎంఎస్ బాబు	స్వతంత్రులు : 6 బీఎస్పీ : నాగేశ్వర రావు బీసీవైపీ : హరిప్రసాద్ ఎస్పీ : పురుషోత్తం
			మొత్తం : 12 మంది

పలమనేరు

టీడీపీ	వైసీపీ	కాంగ్రెస్	ఇతరులు
ఎన్.అమరనాథరెడ్డి	ఎన్.వెంకటేగౌడ	బీ.శివశంకర్	స్వతంత్రులు : 9 బీఎస్పీ : ఆర్.శోభ వీసీకే పార్టీ : సి. వినోద్‌కుమార్
			మొత్తం : 14 మంది

జీడీ నెల్లూరు

టీడీపీ	వైసీపీ	కాంగ్రెస్	ఇతరులు
డాక్టరు థామస్	కృపాలక్ష్మి	రమేష్‌బాబు	స్వతంత్రులు : 3 బీఎస్పీ : భాస్కర్ సమాజ్ వాది పార్టీ : గుణశేఖర్
			మొత్తం : 11 మంది

పుంగనూరు

టీడీపీ	వైసీపీ	బీసీవై	కాంగ్రెస్	ఇతరులు
చల్లా రామచంద్రారెడ్డి	పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి	బీ.రామచంద్రయాదవ్	మురళీమోహన్‌యాదవ్	స్వతంత్రులు : 2 బీఎస్పీ : సురేష్ ఎస్‌డీపీఐ : అన్వర్‌బాషా
				మొత్తం : 8 మంది

నగరి

టీడీపీ	వైసీపీ	కాంగ్రెస్	ఇతరులు
భానుప్రకాష్	ఆర్కే రోజా	రాకేష్	స్వతంత్రులు ముగ్గురు నవరంగ్ కాంగ్రెస్ జ్ఞానప్రకాష్‌రెడ్డి
			మొత్తం : 7 మంది

బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం. భర్త వైసీపీ సర్పంచి అయినా తన పనేదో తను చేసుకుని పోతున్నారామె. కానీ, ఆ పార్టీలోని కబ్జాదారులైన నాయకులు ఆమెనలా ఉండనివ్వలేదు. ఊరి సంతకోసం అడుగుతున్న స్థలాన్ని కబ్జా చేశారు. ఒక బాధ్యత కలిగిన పౌరురాలిగా ఆమె ఊరికోసం అధికార పార్టీ నాయకులతో పోరాడారు. మంత్రి పెద్దిరెడ్డితోనే కలబడి నిలబడ్డారు. చివరకు కబ్జాకు గురైన స్థలంలో గొర్రెల సంత సాధించారు. ఆమే నీలావతి. శాంతిపురం మండలం మొరసనపల్లె వైసీపీ సర్పంచి జగదీశ్ భార్య. ప్రస్తుతం వైసీపీ రెబల్‌గా నిలబడి, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారామె.

- కుప్పం



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కారును అడ్డుకుంటున్న నీలావతి (ఫైల్ ఫొటో)

ఊరికోసం

మంత్రితోనే కలబడి..!

● వైసీపీ 'రెబల్'గా తేలిన నీలావతి



కబ్జాకు గురైనట్లు చెబుతున్న భూమిలో అప్పట్లో సాగిన నిర్మాణాలు



మొరసనపల్లె పంచాయతీ పరిధిలోని సుమారు 64 సెంట్ల భూమిని టీడీపీ హయాం నుంచీ గొర్రెల సంతకోసం పంచాయతీ నాయకులు అడుగుతున్నారు. ఆ పని జరిగిపోయేదే కానీ, ఇంతలో వైసీపీ అధికారంలోకి వచ్చేసింది. ఆ పార్టీలోని బలమైన నాయకుల కన్ను ఈ స్థలంపై పడింది. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఈ 64 సెంట్ల డీకేటీ భూమి విలువ రూ.కోట్లలో ఉండడంతో ఆ పార్టీలోనే నాయకుల మధ్య దీనిని సొంతం చేసుకోవడానికి పోటీ నడిచింది. చివరికి వైసీపీ మండల కన్వీనర్ దండపాణి అనుచరుడు ఒకరు ఇదే ప్రాంతంలో కర్ణాటకకు చెందిన సుమారు 5 ఎకరాల భూమిని కొనుగోలు చేసి పనిలో పనిగా ఈ డీకేటీ భూమిని కూడా అందులో కలిపేసుకున్నాడన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. దానికి తగ్గట్టుగానే సదరు భూమిలో కట్టడాల నిర్మాణమూ ప్రారంభమైంది. మొరసనపల్లె సర్పంచి జగదీశ్ భార్య నీలావతి ఈ ఆక్రమణను సహించలేకపోయారు. నిజానికి ఆ డీకేటీ భూమిలో ఊరికోసం గొర్రెల సంత ఏర్పాటు చేయించాలని ఆమె కూడా భర్తతో కలిసి ఎప్పటినుంచో ప్రయత్నిస్తున్నారు. దీంతో నీలావతి నేరుగా ఎమ్మెల్సీ భరత్‌పై విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టారు. ఆయన అండతోనే మండల నాయకులు కొందరు డీకేటీ భూమిని కబ్జా చేశారని ఆరోపిస్తూ గ్రామస్థులను కలుపుకొని ధర్నాలు, రాస్తారోకోకు దిగారు. ఐదారు నెలల క్రితం మంత్రి పెద్దిరెడ్డి కారునే ఆమె అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. చివరకు నీలావతి పోరాటాన్ని తట్టుకోలేని అధికార పార్టీ నాయకులు కబ్జా చేసిన డీకేటీ స్థలాన్ని వదిలేశారు. ఇప్పుడా స్థలంలో సర్పంచితో కలిసి గొర్రెల సంత ఏర్పాటు చేయించారామె. దీంతో కక్ష పెంచుకున్న అధికార పార్టీలోని నేతలు కొందరు తమ అనుచరుల ద్వారా ఆమెపై నీచమైన వ్యాఖ్యలను పోస్ట్ చేస్తూ ట్రోల్ చేశారు. అయినా వెరవని నీలావతి, చివరకు వైసీపీ రెబల్‌గా మారి, ఈనెల 23న కుప్పం అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

ప్రలోభాలకు లొంగకుండా..

ఊరికోసం నిలబడినప్పుడు, తన జనం కోసం కలబడుతున్నప్పుడు, ఏ ప్రలోభాలూ లొంగదీసుకోలేవన్నదానికి నీలావతి నిదర్శనం. ఉపసంహరణల చివరి రోజైన సోమవారంనాడు, అంతకుముందు రాత్రి కూడా ఆమెకు ప్రలోభాల ఎరవేశారు అధికార పార్టీ నాయకులు. నియోజకవర్గ స్థాయి నేతలు కొందరు ఆ పార్టీ అభ్యర్థి తరఫున ఆమెతో మంతనాలు జరిపారు. నామినేషన్‌ను ఉపసంహరించుకోమని కోరారు. అలా చేస్తే పార్టీ అధికారంలోకి వస్తూనే ఏదో ఒక పదవితోపాటు, లక్షల రూపాయల ఆఫర్ కూడా చేసినట్లు సమాచారం. వీటన్నింటినీ ఆమె తిరస్కరించారు. వైసీపీ జమానాలో ఊరికి, ఊరి ప్రజలకు న్యాయం జరగలేదు కాబట్టేతాను స్వతంత్రించి స్వతంత్ర అభ్యర్థిగా నిలబడుతున్నానని తెగేసి చెప్పారు. చివరకు ఆమె వైసీపీ రెబల్ అభ్యర్థిగా బరిలో నిలిచారు.

● మిస్టరీ


నాడు పుంగనూరు నియోజకవర్గంలో అగ్రనేతలుగా, పార్టీ.. ప్రభుత్వంలో ప్రధాన పాత్ర పోషించిన పలువురు నేతలు నేడు రాజకీయంగా కనుమరుగయ్యారు.

నాడు ప్రముఖ నేతలు


నేడు రాజకీయ కనుమరుగు



ఆర్.రెడ్డెప్పరెడ్డి



శ్రీధర్‌రెడ్డి



బగ్గిడి గోపాల్

● తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో 1983లో ఆ పార్టీ అభ్యర్థిగా బగ్గిడి గోపాల్ పోటీచేసి గెలుపొందారు. కొంతకాలానికి ఎన్టీఆర్‌పై తిరుగుబాటు చేసిన నాదెండ్ల భాస్కర్‌రావుకు మద్దతు ఇచ్చారు. దీంతో ఆయన తెలుగుదేశం పార్టీకి దూరమయ్యారు. క్రమేణా రాజకీయంగానూ కనుమరుగయ్యారు.

● 1999లో టీడీపీ అభ్యర్థి అమరనాథరెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎన్.శ్రీధర్‌రెడ్డి విజయం సాధించారు. తర్వాత ఆయనకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రాలేదు. బెంగళూరులో వ్యాపారాలు చేసుకుంటున్నాయన మళ్లీ అక్కడికే వెళ్లారు. ఆ తర్వాత పుంగనూరు రాజకీయాలను పట్టించుకోలేదు.

● 2004లో త్రిపుర పోలీస్ ఐజీగా పని చేస్తున్న ఆర్.రెడ్డెప్పరెడ్డి తన ఉద్యోగానికి రాజీనామా చేసి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈయనది పెద్దపంజాణి మండలం గోనుమాకులపల్లె. ఈయన తండ్రి ఓబుల్‌రెడ్డి పుంగనూరు సమితి మాజీ అధ్యక్షుడు. అప్పట్లో పెద్దపంజాణి మండలం పుంగనూరు నియోజకవర్గంలో ఉండింది. పుంగనూరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా, 2004 ఎన్నికల్లో పోటీ చేశారు. అప్పటి టీడీపీ అభ్యర్థి ఎన్.అమరనాథ్‌రెడ్డి చేతిలో ఓటమి చెందారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పార్టీ ఇన్‌చార్జిగా ఆయన ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ కీలకంగా ఉన్నారు. 2009 నియోజకవర్గ పునర్విభజనతో పలమనేరు వెళ్లారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా అవకాశం వచ్చింది. రెడ్డెప్పరెడ్డి పలమనేరుకు వెళ్లినా నాటి పుంగనూరు క్యాడర్‌లో చాలామంది ఆయనతో టచ్‌లోనే ఉన్నారు. ఆ తర్వాత రాజకీయంగా క్రియాశీలకంగా లేరు.

- పుంగనూరు

ఇదీ మందు



...అయితే ఎంతిస్తావ్..!

ఎన్నికల ప్రచారాలకు రావాలా.. అయితే ఎంతిస్తావ్. ఇదీ ఆయా పార్టీల అభ్యర్థులు, నేతలకు ఎదురవుతున్న ప్రశ్న. ప్రచారాల్లో పాల్గొనే మహిళలు, యువకులకు యమగిరాకీగా మారింది. మూడు పూటల తిండిపెట్టి ఖర్చుకి డబ్బు ఎంతిస్తారని ముందుగా మాట్లాడాకే ప్రచారానికి అడుగు పెడుతున్నారు. ఎన్నికల ప్రచారాలకు హాజరయ్యే ఆయా పార్టీల్లోని వారికోసం ప్రతిరోజూ ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రిల్లో టిఫిన్ లేదంటే మళ్లీ భోజనం పెట్టాల్సి వస్తోంది. అసలే ఎండాకాలం.. దీంతో మధ్య మధ్యలో నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్‌లు, కూల్‌డ్రింక్‌లు తప్పనిసరి. ఇంత ఖర్చు చేసి.. ఒక్కో వ్యక్తికి రూ.200 నుంచి 300వరకు నగదు ఇస్తున్నారు. ఏరోజుకారోజు డబ్బు చెల్లించాల్సిందే. లేదంటే మరుసటిరోజు రారు. ఇలా ప్రధాన పార్టీలు వీరిని ప్రచారాల్లో తిప్పేకొనేందుకు నానా అవస్థలు పడుతున్నారు.

- గంగాధరనెల్లూరు



జీడీనెల్లూరులో వైసీపీ రెబెల్

● బరిలో నిలిచిన సర్పంచి కరుణశ్రీ



వెదురుకుప్పం, ఏప్రిల్ 29: గంగాధరనెల్లూరు అసెంబ్లీకి వైసీపీ రెబెల్ అభ్యర్థిగా సర్పంచి కరుణశ్రీ పోటీలో ఉన్నారు. వైసీపీ సానుభూతిపరురాలైన ఆమె.. కార్వేటినగరం మండలం గోపిశెట్టిపల్లె సర్పంచిగా రెబెల్‌గా పోటీచేసి ఎన్నికయ్యారు. అప్పట్లో ఆమెను డిప్యూటీ సీఎం నారాయణస్వామి అభినందించారు. పార్టీ కార్యక్రమాల్లోనూ పాల్గొంటూ వచ్చారు. 'ఆ తర్వాత నన్ను పార్టీ కార్యక్రమాలకు నారాయణస్వామి దూరం పెడుతూ వచ్చి, ఇబ్బందులకు గురి చేశారు. నా రాజకీయ ఎదుగుదలను అడ్డుకున్నారు. ఆ తర్వాత పరిణామాలతో పార్టీ కార్యక్రమాలకు దూరమయ్యా. ప్రజాసేవ చేయాలనే ఉద్దేశ్యంతో రాజకీయాల్లోకి వచ్చిన నేను ఇప్పుడు ఎమ్మెల్యే అభ్యర్థిగా (స్వతంత్ర) బరిలోకి దిగా' అని కరుణశ్రీ చెప్పారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనక్కి తగ్గేది లేదన్నారు.

నోట్ దిస్ పాయింట్

1955లో 59,073
2024లో 2,00,822

● చిత్తూరు అసెంబ్లీలో ఓటర్లు ఇలా..

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత 1955లో చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 59,073 మంది ఓటర్లు ఉన్నారు. 69 ఏళ్ల చరిత్రలో 14 సార్లు ఎన్నికలు జరిగాయి. తాజాగా 15వ సారి ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుత ఈ ఓటర్ల సంఖ్య 2,00,822కి చేరింది. 1972 తర్వాత నుంచి లభ్యమైన ఓటర్ల వివరాల్లో 1999వరకు పురుష ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. ఆ తర్వాత 2004 నుంచి మహిళా ఓటర్ల ప్రభంజనం మొదలైంది. ప్రస్తుతం 2,00,822 ఓటర్లలో పురుషులు 97,765,మహిళలు 1,03,023, ఇతరులు 34 ఉన్నారు.

- చిత్తూరు కలెక్టరేట్

ముగిసిన ఉపసంహరణ.. పోరుకు సంసిద్ధం

● మదనపల్లె ఎన్నికల బరిలో 15 మంది, తంబళ్లపల్లెలో 11 మంది, పీలేరులో 12 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 29: సార్వత్రిక ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ సోమవారంతో ముగియడంతో ఇక పోలింగ్ సంగ్రామానికి సంసిద్ధమవుతున్నారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల బరిలో ఈ సారి 15 మంది అభ్యర్థులు నిలిచారు. మొత్తం 19 మంది నామినేషన్లు దాఖలు చేయగా వివిధ కారణాలతో వారిలో నలుగురు నామినేషన్లను రిటర్నింగ్ అధికారి హరిప్రసాద్ తిరస్కరించారు. సోమవారం నిర్వహించిన ఉపసంహరణ ప్రక్రియలో మిగిలిన 15 మంది అభ్యర్థుల్లో ఎవ్వరు కూడా నామినేషన్ ఉపసంహరించుకోలేదు. దీంతో ఎన్నికల బరిలో 15 మంది నిలిచారు. వారిలో టీడీపీ అభ్యర్థి షాజహాన్‌బాషా, వైసీపీ అభ్యర్థి నిస్సార్‌అహ్మద్, కాంగ్రెస్ అభ్యర్థి ఎం.పవన్‌కుమార్‌రెడ్డి, బీఎస్పీ అభ్యర్థి రాసింటి నరసింహులు, జైభారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి ఎం.భాస్కర్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి ఎ.కృష్ణప్ప, మిగిలిన వారిలో వి.ఉమాదేవి, బి.నరసింహనాయక్, ఎస్.జయసింహ, రాయదుర్గం జనార్ధన, షేక్ ఆజిద్ బాషా, ఎస్.షాజహాన్, షేక్ నిస్సార్ అహ్మద్, ఎం.గుల్నాజ్‌బేగంలు స్వతంత్ర్య అభ్యర్థులుగా ఎన్నికల బరిలో నిలిచారు.

మదనపల్లెలో ఒకే ఈవీఎంతో ఎన్నికలు

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం)లో ఒకదానిలో 15 మంది అభ్యర్థులు, ఒక నోటా బటన్ కలిపి 16 బటన్‌లు మాత్రమే ఉంటాయి. ఒక వేళ ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల సంఖ్య 16 అయితే నోటా బటన్‌కు రెండో ఈవీఎం ఏర్పాటు చేయాల్సి వస్తుంది. అదే జరిగి వుంటే మదనపల్లె నియోజకవర్గంలోని 259 పోలింగ్ కేంద్రాలకు అదనంగా 259 ఈవీఎంలు సరఫరా చేయాల్సి వచ్చేది. కాని మదనపల్లె అసెంబ్లీ ఎన్నికల బరిలో 15 మంది మాత్రమే అభ్యర్థులు బరిలో ఉండటంతో నోటాతో కలిపి 16 బటన్‌లు వుండే ఒకే ఈవీఎంతోనే ఎన్నికలు నిర్వహిస్తున్నారు. 2019 ఎన్నికల్లో 22 మంది ఎన్నికల బరిలో ఉండడంతో రెండు ఈవీఎంలను వినియోగించారు.



అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్న అభ్యర్థులు, వారి ప్రతినిధులు



ఇండిపెండెంట్ అభ్యర్థికి గాజుగ్లాసు గుర్తుపై అభ్యంతరం తెలుపుతున్న జనసేన నేతలు రామాంజులు, దారం అనిత

తంబళ్లపల్లె బరిలో 11 మంది పోటీ

తంబళ్లపల్లె, ఏప్రిల్ 30: సార్వత్రిక ఎన్నికల్లో కీలకమైన నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారంతో ముగిసింది. తంబళ్లపల్లె శాసనసభ స్థానానికి మొత్తం 19 మంది అభ్యర్థులు 34 సెట్లు నామి నేషన్లును దాఖలు చేశారు. ఇందులో 12 మంది నామినేషన్లను ఎన్నికల అధికారులు ఆమోదించగా...7 మంది నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. ఆమోదం పొందిన 12 మందిలో సోమవారం ఓ స్వతంత్ర అభ్యర్థి ఎంఎస్ భానుచంద్రారెడ్డి తన నామినేషన్‌ను ఉపసంహరించుకోగా చివరిగా 11 మంది అభ్యర్థులు తంబళ్లపల్లె అసెంబ్లీ ఎన్నికల పోటీలో నిలిచారు. పోటీలో నిలిచిన వారిలో ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్‌తో పాటు పలు పార్టీల అభ్యర్థులు 6 మంది, స్వతంత్ర అభ్యర్థులు 5 మంది ఉన్నారు. పోటీలో ఉన్న వారికి ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయించారు.

పీలేరులో 12 మంది అభ్యర్థులు

పీలేరు, ఏప్రిల్ 29: పీలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి నామినేషన్లు దాఖలు చేసిన వారెవరూ ఉపసంహరించుకోలేదని ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి మహబూబ్ బాషా తెలిపారు. దీంతో ఎన్నికల బరిలో 12 మంది అభ్యర్థులు ఉన్నారని, ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు బరిలో మిగిలిన అభ్యర్థులందరికీ గుర్తులు కూడా కేటాయించామన్నారు.

గాజుగ్లాసు గుర్తు కోసం ఇండిపెండెంట్ల పోటీ

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 29: మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ప్రక్రియలో సోమవారం నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బరిలో నిలిచిన అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారి గుర్తులను కేటాయించారు. ఇందులో భాగంగా ఇండిపెండెంట్ అభ్యర్థులు జయసింహ, షాజహాన్‌లు తమకు గాజుగ్లాసు గుర్తులు కేటాయించాలని పోటీపడ్డారు. దీంతో రిటర్నింగ్ అధికారి హరిప్రసాద్ రెండు పేర్లను రెండు చీటిలలో రాసి లాటరీ వేసారు. చివరికి ఇండిపెండెంట్ అభ్యర్థి షాజహాన్‌ను గాజుగ్లాసు గుర్తు దక్కింది. దీంతో జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, దారం అనితలు ఇండిపెండెంట్ అభ్యర్థికి గాజుగ్లాసు గుర్తు కేటాయించడంపై ఎన్నికల అబ్జర్వర్ కవిత, ఆర్‌వో హరిప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు.

పోలింగ్ సమయంలో బీఎల్‌వోలు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఆర్వో హరిప్రసాద్ ఎన్నికల అబ్జర్వర్ కవిత

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 29: ఎన్నికల సమయంలో బీఎల్‌వోలు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల అబ్జర్వర్ కవిత, రిటర్నింగ్ అధికారి హరిప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సబ్‌కలెక్టరేట్‌లో బూత్ లెవల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల బరిలో వున్న అభ్యర్థులకు గుర్తులు కేటాయించామన్నారు. బీఎల్‌వోలతో మాట్లాడుతూ ఓటర్ సమాచారం స్లిప్పులు, ఫొటోలు లేకుండా స్లిప్పులు ప్రింట్ అవుట్ తీసి ఇంటింటికి వెళ్లి ఓటర్లకే పంపిణీ చేయాలని సూచించారు. ఏ రాజకీయ నాయకులకు ఈ స్లిప్పులు ఇవ్వరాదన్నారు. అలాగే పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ స్టేషన్‌ల వద్ద రాజకీయ పార్టీ నాయకుల చిత్రాలు ఉండకూడదని, ఎవరైనా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు ఆధారాలతో తెలిస్తే సస్పెన్షన్‌కు గురవుతారని హెచ్చరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం కనిపిస్తే వాటిపై పేపర్లు అతికించి కనిపించకుండా చేయాలన్నారు. నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలని సూచించారు.

సీఎం హెలీప్యాడ్ సైనిక్ స్కూల్‌కు మార్పు

● తిరుపతి వెళ్లే వాహనాల దారి మళ్లింపు ● ప్రజలకు తప్పని కష్టాలు

కలికిరి, ఏప్రిల్ 29: కలికిరిలో మంగళవారం జరుగనున్న సీఎం జగన్ ఎన్నికల ప్రచార సభకు సంబంధించి కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రధానంగా సీఎం హెలీక్యాప్టర్ కోసం తొలుత కలకడ మార్గంలోని అంకాలమ్మ గుడికి ఎదురుగా వున్న పొలంలో హెలీప్యాడ్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరిగాయి. ఆదివారం రాత్రంతా, సోమవారం మధ్యాహ్నం వరకూ ముమ్మరంగా పనులు చేశారు. చివరకు హఠాత్తుగా హెలీప్యాడ్‌ను సైనిక్ స్కూల్ మైదానంలోకి మార్చారు. సైనిక్ స్కూల్ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఈ కొత్త హెలీప్యాడ్ నిర్మాణం పనులు ఆఘమేఘాల మీద చురుగ్గా జరుగుతున్నాయి. మంగళవారం సాయంకాలం 4 గంటలకు సీఎం కలికిరి రానున్నట్లు చెపుతున్నారు. బహిరంగ సభ కనీసం సాయంకాలం 6.30 గంటల వరకూ జరిగే అవకాశముంది. కాగా కలికిరి నాలుగు రోడ్ల కూడలిలో సీఎం ప్రచార సభ ఏర్పాటు చేయడంతో తిరుపతి-మదనపల్లె, పుంగనూరు-కడప రహదారుల్లో వాహనాలకు తీవ్ర ఆటంకం ఏర్పడనుంది. ఇరుకైన కూడలిలో గాంధీ విగ్రహం వద్ద సీఎం సభ ఏర్పాటు చేయడంతో పలు రకాల సమస్యలు తలెత్తనున్నాయి. అయితే సీఎం సెక్యూరిటీ జోన్‌కు స్థలం పోనూ ఇక నాలుగు వైపులా రోడ్ల మీద ఎంత జనం, ఎంత దూరంలో వుండాలో తెలియడం లేదు. ఇక ట్రాఫిక్ సమస్య మరింత జఠిలం కానుంది. కలికిరి నుంచి మదనపల్లె మధ్యలో ఏకంగా 22 కి.మీ దూరంలోని వాల్మీకిపురం వద్దనే వాహనాలను దారి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారు. తిరుపతి-మదనపల్లె మధ్య తిరిగే వాహనాలు వాల్మీకిపురం పట్టణంలో గుర్రంకొండ క్రాస్ వద్ద మళ్లించనున్నారు. అక్కడి నుంచి జర్రావారిపల్లె, అయ్యవారిపల్లె తదితర గ్రామాల మీదుగా మేడికుర్తి క్రాస్ చేరాల్సి వుంటుంది. ఇక పుంగనూరు వైపు నుంచి కలకడ వెళ్లే వాహనాలను పట్టణ శివార్లలో ఎస్టీ కాలనీ మీదుగా పీలేరు రోడ్డుకు మళ్లించనున్నట్లు చెపుతున్నారు. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకూ ఈ ట్రాఫిక్ సమస్య కొనసాగనుంది.

నిమ్మనపల్లికు ప్రత్యేక నిధులు కేటాయిస్తా...

నిమ్మనపల్లి, ఏప్రిల్ 29: మదనపల్లె ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిమ్మనపల్లికు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పరుస్తానని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి షాజహాన్‌బాషా పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నిమ్మనపల్లి, పెద్దమాదిగపల్లి, దేవళం కురువపల్లి, కొత్తపల్లి, బోడిగుండవారిపల్లిలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరాంచినబాబు, మండల అధ్యక్షుడు వెంకటరమణ, రాజంపేటఅధికార ప్రతినిధి ఆర్టే వెంకటేష్, మాజీ ఎంపీపీ రెడ్డెప్పరెడ్డి, మాజీ జిల్లా కో-ఆప్షన్ మెంబరు సుధాకర్‌రావు, బీసీ అధికార ప్రతినిధి లక్ష్మన్న, సర్పంచ్ రెడ్డెప్ప, మాజీ ఎంపీపీ రామకృష్ణ, మాజీ సర్పంచ్‌లు రాజన్న, రమణ, మల్లప్ప, మహమ్మద్‌రఫి, శ్రీరాములు, మల్లికార్జున, దామోదర్‌రెడ్డి, నాయకులు చంద్రసింగ్, సోము, శ్రీనివాసులు, నరసింహులు, శ్రీపతి, సుధాకర్, సహదేవ, జగదీష్, రెడ్డెప్ప, జయన్న, చినబాబు, చెంద్రాయుడు, ఖసింఖాన్, బాబు, చంద్ర పాల్గొన్నారు.

టీడీపీ మద్దతుదారు మృతికి కిశోర్‌కుమార్ రెడ్డి నివాళి

కలికిరి, ఏప్రిల్ 29: పల్లవోలు పంచాయతీ గడి గ్రామానికి చెందిన టీడీపీ మద్దతుదారు కలీముల్లా (56) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. సమాచారం తెలిసిన కిశోర్‌కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారం మధ్యలో గడి గ్రామానికి చేరుకుని కలీముల్లా భౌతిక కాయం వద్ద పుష్పగుచ్ఛాలుంచి నివాళులర్పించారు. కుమారుడు జవాద్, సోదరుడు సహీవుల్లాలను పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచు షాబుద్దీన్, సనావుల్లా, షఫీవుల్లా, ఎస్సాన్, నిజాం, ఇస్మాయిల్, కాశీం, మస్తాన్, గ్యారంపల్లె మాజీ సర్పంచు వెంకట్రమణా రెడ్డి తదితరులున్నారు.

మాజీ సీఎం, కూటమి ఎంపీ అభ్యర్థి కిరణ్ పర్యటన



మైనారిటీ ఫంక్షన్‌హాల్లో సమావేశమై చర్చిస్తున్న మైనారిటీ నాయకులు

బి.కొత్తకోట, ఏప్రిల్29: బి.కొత్తకోట నగర పంచాయతీలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ కూటమి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా బి.కొత్తకోటలో విలేకర్లతో వారు మాట్లాడుతూ మంగళవారం (ఈనెల 30న) కిరణ్‌కుమార్‌రెడ్డి సాయంత్రం 3.00కు బెంగళూరు రోడ్డులోని షాదీమహల్‌లో మైనారిటీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గ కూటమి అభ్యర్థి జయచంద్రారెడ్డి సైతం పాల్గొనే ఈ సమావేశంలో, బి.కొత్తకోట మండలంలోనే కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా వున్న ముస్లిం మైనారిటీలు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్‌తాజ్, శ్రీనివాసులు, బంగారు వెంకట్రమణ, గోరంట్ల రమేష్, రామదాసు, కావడి రవీంద్ర, ఫాజిల్, రాజాచాకనా, శివ, సురేంద్ర, ఇమాంసాబ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రంలో: పీటీఎం మండలంలోని టి.సదుం పంచాయతీ లోని చెన్నరాయునిపల్లెకు రాజంపేట పార్లమెంట్ కూటమి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి మంగళవారం పర్యటిస్తున్నట్లు ములకలచెరువు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి గెలుపు కోసం ఆయన ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పీటీఎం మండలానికి విచ్చేసి టి.సదుం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారన్నారు. చెన్నరాయునిపల్లె క్రాస్‌లోని చౌడేశ్వరీ కళ్యాణ మండపంలో నిర్వహించే సమావేశంలో పాల్గొని కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జూన్ 7వతేదీ వరకు వేసవి శిక్షణ తరగతులు

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 29: పట్టణంలోని రెడ్డెప్పనాయుడు కాలనీలో శాఖా గ్రంథాలయంలో ఈ నెల 29 నుంచి జూన్ 7వ తేదీ వరకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ శాఖాధికారిణి వసంతకుమారి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఈ అవకాశాన్ని పిల్లలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణా కార్యక్రమాలు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు స్పోకన్ ఇంగ్లీష్, మానవత విలువలు, యోగా, భరతనాట్యం, తదితర అంశాలలో శిక్షణ ఇస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించి వేసవి శిక్షణలో పాల్గొనేలా చూడాలన్నారు. ఈశిక్షణలో చేరాలనే ఆసక్తి ఉన్న వారు పిల్లలు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.

అసంపూర్తిగా సచివాలయ నిర్మాణాలు

● పునాదులకే పరిమితమైన వైనం ● ఐదేళ్లుగా ముందుకు సాగని సచివాలయ భవనాలు



పునాదులకే నిలిచిపోయిన సచివాలయ భవనాలు



గోడలతో దర్శనమిస్తున్న సచివాలయం

నిమ్మనపల్లె, ఏప్రిల్ 29: మండలంలోని పది పంచాయతీలకు గానూ 12 సచివాలయ భవనాలు నిర్మించాల్సి ఉండగా ఐదేళ్ల పూర్తి అయినా పునాదులకే పరిమితమయ్యాయి. ఇందులో కొన్ని చోట్ల గోడల వరకు నిర్మాణాలు జరిగినా అవికూడా అసంపూర్తిగానే నిలిచిపోయి వెక్కిరిస్తున్నాయి. ఇప్పటివరకు సగం మాత్రమే పూర్తి చేయగా వాటిలో కొన్ని నిర్మాణాలు పునాదుల వరకే పరిమితమయ్యాయి. వైసీపీ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ఒక్కో సచివాలయానికి 12మంది ఉద్యోగులను నియమించింది. వారు పని చేసేందుకు మాత్రం సరైన భవనాలు లేక అద్దె చెల్లిస్తూ ప్రైవేటు గృహాలలో కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. కాగా 10పంచాయతీలకు గాను 12 సచివాలయాలు, ఆర్బీకే, హెల్త్‌వెల్నెస్ సెంటర్, పాల కేంద్రాలను నిర్మించేందుకు సన్నాహాలు చేసి నిర్మాణాలను ప్రారంభించి వాటిని పూర్తి చేయలేదు. ఎన్నికలు వస్తున్నందున కొన్నింటిని పూర్తి చేసి హడావిడి చేసి మిగిలిన వాటిని గాలికి వదిలేసింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదేళ్ల పూర్తి కావచ్చినా ఇప్పటివరకు ఒక్క భవనం కూడా పూర్తికాలేదు. సచివాలయ నిర్మాణానికి రూ.40లక్షలు, ఆర్బీకేకు రూ.21.50 లక్షలు, హెల్త్‌వెల్నెస్ సెంటర్‌కు రూ.18లక్షలు కేటాయించింది. రెడ్డివారిపల్లి నిమ్మనపల్లి అగ్రహారం, ముష్టూరు కొండయ్యగారిపల్లి పంచాయతీల్లో ఇప్పటికీ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. పలువురు కాంట్రాక్టర్‌లు మాట్లాడుతూ నిర్మించిన భవనాలకు ఇప్పటివరకు బిల్లులు సరిపోలేదని పైగా ఎన్నికల సమయంలో బిల్లు ఇస్తున్నారని తమకు గిట్టలేదని తెలిపారు.

దీనికి తోడు మెటీరియల్ కాస్ట్ ఎక్కువగా ఉండ డంతో ప్రభుత్వం ఇచ్చే బిల్లులు సరిపోవడం లేదని వాపోతున్నారు. ఇలాగైతే వైసీపీ ప్రభుత్వంలో సచివాలయ నిర్మాణాలు పూర్తి అయ్యే అవకాశం కనిపించడం లేదు. దీనిపై పీఆర్ డీఈ శివప్రసాద్‌ను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీకి బిల్లులు మంజూరయ్యా యన్నారు. కాగా కొండయ్యగారిపల్లెలో మాత్రమే పునాదు ల వరకు నిర్మాణాలు చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ మద్యం బేజారు..బెల్టు షాపులు జోరు



గుర్రంకొండలో ప్రభుత్వం నిర్వహిస్తున్న మద్యం దుకాణం

గుర్రంకొండ, ఏప్రిల్ 29:గుర్రంకొండ పట్టణంలో మద్యం దుకాణం సాయంత్రం కాగానే మూత పడుతుండడంతో మద్యం ప్రియులు మద్యం కోసం పాట్లు పడుతున్నారు. ప్రభుత్వం మద్యం దుకాణాలను ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు తెరచివుంచుతుంది. ఈ నేపథ్యంలో మద్యం ప్రియులు రాత్రి 9 గంటల లోపు మద్యాన్ని తీసుకొనేవారు. అయితే ఎన్నికల కోడ్ అమలు కావడంతో మద్యం దుకాణాలకు రోజు వారి లిమిట్‌ను కేటాయించారు. దీంతో గుర్రంకొండ మద్యం దుకాణానికి రోజుకు రూ.3 లక్షల వరకు లిమిట్‌ను కేటాయించారు. ఈ నేపథ్యంలో మద్యం దుకాణాన్ని ఉదయం 11 గంటలకు తెరవక మునుపే మద్యం ప్రియులు దుకాణం వద్ద వేచి ఉంటున్నారు. దీంతో సాయంత్రం 7 గంటలు కాగానే రోజు వారి టార్గెట్ అయిపోతుంది. ఈ క్రమంలో మద్యం దుకాణాన్ని మూసి వేస్తున్నారు. ఇక మద్యం దొరకక మందుబాబులు తలలు పట్టుకుంటున్నారు. ఇది ఇలా ఉంటే దుకాణం పని చేసే కొందరు బెల్టు షాపు నిర్వాహకులకు ఇష్టానుసారంగా మద్యం బాటిళ్లను ఇస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో బెల్టు షాపు నిర్వాహకుల నుంచి మద్యం దుకాణంలో పని చేసే వారికి మామూలు ఉన్నట్లు మందుబాబులు ఆరోపిస్తున్నారు. దీంతో బెల్టు షాపు నిర్వాహకులు ఒక్క మద్యం బాటిళ్లపై రూ.20 నుంచి 50 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు చర్చనడుస్తోంది. ఈ విషయమై ఎస్ఈబీ ఎస్ఐ జయనరసింహా వివరణ కోరగా మద్యాన్ని రోజు వారి లిమిట్ మేరకే విక్రయిస్తునట్లు తెలిపారు. మద్యాన్ని బెల్టు షాపులో విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకొంటామన్నారు.

ఆదరించండి.. తంబళ్లపల్లెను అభివృద్ధి పరుస్తా



ములకలచెరువులో పార్టీలో చేరిన వారితో కూటమి అభ్యర్థి జయచంద్రారెడ్డి



బి.కొత్తకోట ప్రచారంలో కల్పన రెడ్డి

బి.కొత్తకోట/ములకలచెరువు/పెద్దతిప్పసముద్రం, ఏప్రిల్29: ఎన్నికల్లో ఆదరించి..గెలిపించండి.. తంబళ్లపల్లె నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తానని తంబళ్లపల్లె టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి పునరుద్ఘాటించారు. సోమవారం ఆయన పీటీఎం మండలంలోని మల్లెల గ్రామంలోని ఉప్పరోళ్లపల్లె, ఎనుగుదలవారిపల్లె, గొందిపల్లె, పెద్దమేకలవారిపల్లె, అంకిరెడ్డిపల్లె గ్రామాల్లో విజయసంకల్ప ప్రచార యాత్ర నిర్వహించారు. ఎన్నికలలో తంబళ్లపల్లె ఎమ్మెల్యేగా జయచంద్రారెడ్డిని గెలిపిస్తే ప్రజల్ని అన్ని విధాలా ఆదుకుంటామని జయచంద్రారెడ్డి సతీమణి కల్పనరెడ్డి పేర్కొన్నారు బి.కొత్తకోట నగర పంచాయతీ వీధి, కరెంట్‌కాలనీలలో ఆమె పర్యటించి, కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ కన్వీనర్ నారాయణ స్వామిరెడ్డి, జనసేన నేతలు చింతల కిరణ్‌రాయల్, శ్రీనివాసులు, రంజిత్, శరత్, మస్తాన్, నాగలాంబిక, సమీవుల్లా, చాకనారాజా, రెడ్డెప్ప, సుకుమార్, మోహన పాల్గొన్నారు.

టీడీపీలోకి ఊపందుకున్న చేరికలు

తంబళ్లపల్లె నియోజకవర్గంలో టీడీపీలోకి చేరికలు ఊపందుకున్నాయి. సోమవారం ములకలచెరువు మండలంలోని ఆడివినాయనిచెరువుపల్లెకు చెందిన వైసీపీ నాయకులు వేమారెడ్డి, నరసింహారెడ్డి ఉత్తన్న, శ్రీనివాసులురెడ్డి, భువనేశ్వర్‌రెడ్డి, పూడు వెంకటరమణ, శంకరప్ప, ఆదినారాయణ, రామకృష్ణ, వెంకటేషు, రామాంజులు టీడీపీలో చేరగా వారిని జయచంద్రారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో తంబళ్లపల్లె నియోజకవర్గ ప్రచార సమన్వయకర్త నీడు మల్లికార్జున నాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధా, మాజీ ఎంపీపీ సిగి నరసింహులు, నేతలు గుత్తికొండ త్యాగరాజు, ఎర్రగుడి సురేష్, ముత్తుకూరు మౌళా, భాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9160195583, 9703618708, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411564, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME

I, Palagari Dastagiri S/o Palagari Babaiah R/o 12-2/2, Rajeev Gandhi Colony, Tirupati Town AP Have Changed My Name To PALAGIRI DASTAGIRI S/o Palagiri Babaiah

AJT - 6335

TOURS & TRAVELS

తేది: 15/05 గోవా టూర్ 7 రో॥ 9 వేలు, తేది: 25/05 కేరళ యాత్ర 7 రో॥ 9 వేలు, 2x2 లగ్జరి బస్సు, టీ, టిఫిన్, శాఖాహార భోజనం. సంకల టూర్స్, తిరుపతి, 77308 10126.

AJT- 179935

REALESTATE

స్మార్ట్ సిటీ తిరుపతి జిల్లా ప్రతి ఏరియాలో మీకు లాండ్స్, బైపాస్ కమర్షియల్ ప్లాట్స్, ఓపెన్ ప్లాట్స్ లీసి ఇవ్వబడును & మీ ప్లాట్స్ అమ్మించ బడును (చెర్లోపల్లి, మంగాపురం, చంద్రగిరి, తొండవాడ, రామానుజపల్లి, వేదాంతపురం, చిగురువాడ, రామాపురం, తనపల్లి, తిరుచానూరు, బ్రాహ్మణపట్టు, రేణిగుంట, ఎయిర్‌పోర్ట్, మంగళం, ఏర్పేడు) Cont. : 79974 61827

AJT - 6320

LEASE / RENT

3 BHK Flat East And West Facing, as Per Vasthu, With Latest Aminities, Cupboards, 24 Hrs Water, Available For Rent / Lease Opp To Guestline Days Hotel, Bank Employees Colony, Tirupathi. Ph :98482 26551.

AJT - 6326

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(లైసెన్స్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్రః॥ 7382114647

AJA- 176992

WANTED

తిరుపతి, తిరుచానూరు మెయిన్ రోడ్ నందు నూతనంగా ప్రారంభించబడిన లాడ్జి నందు పనిచేయుటకు హోటల్ రంగంలో అనుభవం కలిగిన ఇంగ్లీష్ మాట్లాడకలిగిన, కంప్యూటర్ నాలెడ్జ్ కల రిసెప్షనిస్ట్ 2 Nos, రూమ్ బాయ్స్ 2 Nos కావలెను Cont.: 94405 81161, 91105 50998

AJT - 6327

CHANGE OF NAME

★ I, Deaghuvintii Anand Reddy Prashanth, S/o D C Anand Reddy, R/o Nayanapalli, Rajupeta Post, Chittoor, AP-517401, changed my name to Degavinti Anand Reddy Prashanth for all future purposes.

AJH-4094

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

126 మంది ఉద్యోగాలకు ఎంపిక



మదనపల్లె టౌన్, ఏప్రిల్ 29: మదనపల్లె ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 126 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ఆర్.కృష్ణవేణి తెలిపారు. సోమవారం బెంగళూరు సిల్క్‌బోర్డుకు చెందిన క్విస్ విస్టన్ సంస్థ, కడపకు చెందిన యంగ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు మదనపల్లె, పీలేరు, వాల్మీకిపురం, పుంగనూరు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ప్రతిభ చూపిన వారిలో క్విస్ విస్టన్ సంస్థకు 25 మంది, యంగ్ ఇండియా సంస్థకు 101 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. జేకేసీ సమన్వయకర్త నమ్రత, అధ్యాపకులు జె. మోహనవల్లి, వై.వనజ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై దృష్టి పెట్టండి

గుర్రంకొండ, ఏప్రిల్ 29:గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకోవాలని ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి కార్యదర్శులకు సూచించారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆయన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతూ నీరు తగ్గిన బోర్లలో అదనంగా పైపులను దించి నీటి సమస్యను పరిష్కరించాలన్నారు.

మదనపల్లెలో బాబా ప్రవచనాలు

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 29:షిరిడీ సాయిబాబా ప్రవచనాలు శ్రీకృష్ణా కళ్యాణమండపంలో ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. 29, 30వ తేదీలో సాయిదాస్‌వారి ప్రవచనాలు, 1, 2 తేదీల్లో నెల్లూరు వారిచే ప్రవచనాలు, 3,4 తేదీల్లో గుంటూరు వారి ప్రవచనాలు, 5న రాజమండ్రి వారిచే ప్రవచనాలు ఉంటాయని సోమవారం మీడియా సమావేశంలో సాయిబాబాసేవా సమతి సభ్యులు రమణ, రిటైర్డ్ టీచర్ రెడ్డెప్ప, వరలక్ష్మీ, నాగరాజ వివరించారు.

కూటమి గెలుపు.. సంక్షేమానికి మలుపు

● సంక్షేమం పేరుతో సంక్షోభం సృష్టించిన జగన్ ● కేవీపల్లె మండలంలో నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి ● కిశోర్‌కు మద్దతు ప్రకటించిన ఎన్ఆర్‌ఐలు



పీలేరులో మాట్లాడుతున్న కిశోర్ కుమార్ రెడ్డి



వాల్మీకిపురం ప్రచారంలో తనూజారెడ్డి



కిశోర్ కుమార్‌కు మద్దతు తెలిపిన ఎన్ఆర్‌ఐలు

పీలేరు, ఏప్రిల్ 29: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించి సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సంక్షేమం పేరుతో పేదలను మభ్యపెడుతూ, తన వాళ్లకు సహజ వనరులు దోచిపెడుతూ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో అంతులేని సంక్షోభాన్ని సృష్టించారని ఆయన ధ్వజమెత్తారు. కేవీపల్లె మండలంలోని వంకవారవడ్డిపల్లె, మిన్నంరెడ్డిగారిపల్లె, గోరంట్లపల్లె, మారెళ్ల, వగళ్ల, నారమాకులపల్లె తదితర ప్రాంతాల్లో సోమవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ వ్యక్తిగత కక్షలతో ఉన్న పరిశ్రమలను జగన్ తరిమివేశారని దీంతో లక్షలాది మంది యువకులు పక్క రాష్ట్రాలకు వలస పోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి మరోమారు మంచి రోజులు వస్తాయన్నారు. ఇంటింటి ప్రచారానికి వచ్చిన నల్లారి కిశోర్ కుమార్ రెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సూపర్ సిక్స్ పథకాలతో కూడిన కరపత్రా లు పంచుతూ కిశోర్ ఇంటింటి ప్రచారం చేశారు.

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

కేవీపల్లె మండలం మఠంపల్లె పంచాయతీ కలికిరివాండ్లపల్లెకు చెందిన శ్రీకాంత్, మునికిరణ్, గోరంట్లపల్లె పంచాయతీ శిబ్యాలవాండ్లపల్లెకు చెందిన సుధాకర్ రెడ్డి, కలికిరి మండలం టి.చంద్రావారిపల్లెకు చెందిన జి.ద్వారకనాథరెడ్డి, బాబు రెడ్డి, తదితరులు నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ కిశోర్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బెజవాడ దినేశ్, టీడీపీ నేతలు రఘురామిరెడ్డి, వగళ్ల చిన్నా, రవిచంద్రారెడ్డి, గీతాంజలి, సుధాకర్ నాయుడు, కండక్టర్ రమణ, వెంకటరత్నం, పాల్గొన్నారు.

కిశోర్‌కు మద్దతు తెలిపిన ఎన్ఆర్‌ఐలు

కేవీపల్లె మండలంలో ప్రచారం చేస్తున్న నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి పలువురు ఎన్ఆర్‌ఐలు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనకు చరమగీతం పాడాలన్న లక్ష్యంతో పలు దేశాల్లో స్థిరపడిన తామందరం కూటమి అభ్యర్థుల తరపున ప్రచారం చేయడానికి స్వగ్రామాలకు వచ్చామన్నారు.కార్యక్రమంలో మధు లంకెపల్లె, వెంకట కోడూరి, దివాకర్ ఓలేటి, మాలేపాటి సురేశ్ బాబు, పిడికిటి శ్రీనివాస్ చౌదరి, పెరుగు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదరించి గెలిపిస్తే ప్రజల రుణం తీర్చుకుంటాం..

వాల్మీకిపురం, ఏప్రిల్ 29: ఎన్నికల్లో ఆదరించి గెలిపిస్తే అభివృద్ధితో ప్రజల రుణం తీర్చుకుంటామని పీలేరు కూటమి అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆమె వాల్మీకిపురం మండలంలోని పత్తేపురం, ఓబులంపల్లె, తదితర ప్రాంతాలలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని సైకిల్ గుర్తుపై, రాజంపేట ఎంపీ అభ్యర్థిగా నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మేజారిటీతో గెలిపించాలని కోరా రు. ఆమె వెంట నల్లారి సంతోష్‌కుమార్‌రెడ్డి సతీమణి సౌమ్యారెడ్డి ఆమె కోడలు షమారెడ్డి, కుమార్తె వైష్ణవీరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కంభం నిరంజన్‌రెడ్డి,జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బెజవాడ దినేష్, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, తెలుగు యువత ఉపాధ్యక్షులు మధు, పాల్గొన్నారు. కాగా వాల్మీకిపురం మండలం చింతపర్తి. గ్రామానికి చెందిన 30మంది యువకులు టీడీపీ, జనసేన పార్టీలలో చేరగా బెజవాడ దినేష్ వారికి కండువాలు వేసి సాదరంగా స్వాగతిస్తూ అభినందించారు.